

# 3 నెలల తర్వాత విద్యార్థిని మృతదేహానికి రీపోస్టుమార్టం

హాస్టల్ సిబ్బంది నిర్లక్ష్యంతోనే కూతురు మృతి చెందిందని తల్లిదండ్రుల ఆరోపణ


ప్రభాత సమాచారం

https: epaper.prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ బుధవారం | 25 మార్చి 2026 | ■ 10 పేజీలు





# రైతు ఖాతాల్లోకి.. పెట్టుబడి సాయం

■ ప్రభాతసమాచారం, ప్రత్యేక ప్రతినిధి

అన్నదాతలకు రైతు భరోసా పెట్టుబడి సాయం అందింది. యాసంగి పెట్టుబడి సాయంగా మొదటి ఎకరానికి రూ. 6 వేల చొప్పున ప్రభు త్వం రైతుల ఖాతాల్లో నగదు జమ చేసింది. అదనులో సా యం అందడంతో రైతులు సంబరపడిపోతున్నారు. యా సంగి సీజన్‌కు గాను పెట్టుబడి సాయం అందించే ప్రక్రియ ను ఆదివారం నర్సెట్టలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించగా సోమవారం సాయంత్రం నుంచి రైతుల ఖాతాల్లో నగదు జమ అవుతోంది. రైతుభరోసా కింద ఏడాదికి ఎకరానికి రూ. 12 వేలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించగా, ప్రస్తు తం యాసంగి సీజన్ కోసం రైతులందరికీ ఎకరానికి రూ. 6 వేల చొప్పున అందిస్తున్నారు. నగదు బ్యాంకు ఖాతాలో జమ చేసినట్లు, ఆ సొమ్మును వ్యవసాయ అవసరాలకు ఉ పయోగించుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి పేరిట రైతులకు మెసేజ్‌లు వస్తున్నాయి. జిల్లాలో మంగళవారం సాయం త్రం వరకు 1,52,001 మంది రైతుల ఖాతాల్లో మొదటి విడతగా రూ. 78 కోట్లు అధికారులు చెబుతున్నారు.

- 'భరోసా' అందింది
- రైతుల ఖాతాల్లోకి జమైన సొమ్ము
- యాసంగికి ప్రభుత్వ పెట్టుబడి సాయం
- మొదటి ఎకరానికి రూ. 6 వేలు
- జిల్లాలో 1.52 లక్షల మందికి లబ్ది
- రైతుల ఖాతాల్లోకి రూ.78 కోట్లు
- నగదు జమకు కొత్త విధానం...





6లో



## టీబీ ముక్త భారత్ అభియాన్‌కు శ్రీకారం

- జిల్లాను క్షయ రహితంగా తీర్చిదిద్దుదాం ■ ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా..
- భీంపూర్‌లో 100 రోజుల ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించిన కలెక్టర్
- గ్రామాల్లోనే క్షయ నిర్ధారణ పరీక్షలు ■ టక్కుగూడ గ్రామానికి సిల్వర్ మెడల్..

టీబీ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు భాగస్వాములు కలవాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. భీంపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచక్షయ వ్యాధి నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన "టీబీ ముక్త భారత్ అభియాన్" ప్రచార కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.

## దేశ సంస్కృతి, సాంప్రదాయాలను కపాడుకుందాం

భారతదేశంలో విభిన్న హిందూ సంస్కృతి సంప్రదాయాలకు నిలయ మని భిన్నత్వంలో ఏకత్వమని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షు డు రఘునాథ్ వెరబెల్లి అన్నారు. మంగళవారం హను మాన్ దీక్షాపరులు, హిందువులు, భక్తుల ఆధ్వర్యంలో మ్యాదరిపేట నుంచి ముత్యంపేట వరకు హనుమాన్ శోభాయాత్ర చేపట్టారు. హనుమాన్ మందిరంలో ప్రత్యేక పూజలు చేసి దండేపల్లి, వెంకటాపూర్, చెల్కగూడ ముత్యంపేట వరకు దీక్షాపరులు మహా శోభయాత్ర కొనసాగింది.





## దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలి

- దివ్యాంగుల సమస్యలపై చర్చించాలి..
- ఎమ్మెల్యే క్వార్టర్స్ నుంచి అసెంబ్లీకి పాదయాత్ర
- హక్కుల కోసం పాయల్ శంకర్ గళం
- పాయల్ శంకర్‌కు అండగా నిలిచిన ఎమ్మెల్యేలు రామారావు పటేల్, హరీష్

తెలంగాణ రాష్ట్రంలో దివ్యాంగుల ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, అలాగే ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో దివ్యాంగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ శాసనసభాపక్ష ఉపనేత, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ దివ్యాంగుల తో కలిసి ఎమ్మెల్యే క్వార్టర్స్ నుంచి అసెంబ్లీ వరకు కాలి నడకన ర్యాలీ నిర్వహించారు.



## ఇసుక అనుమతులు ఇవ్వాలి

- భూ భారతి దరఖాస్తులను పరిష్కరించాలి
- నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్
- పలు రెవెన్యూ అంశాలపై కలెక్టర్ సమీక్ష

## మాయలేడి రిమాండ్

- ఉద్యోగాలు ఇప్పిస్తానని అమయకులకు గాలం
- అంగన్‌వాడీ ఉద్యోగానికిత రూ.60వేల వసూలు
- పోలీసులను ఆశ్రయించిన బాధితులు..

# 'టీబీ ముక్త భారత్ అభియాన్'కు శ్రీకారం







**జిల్లాను క్షయ రహితంగా తీర్చిదిద్దుదాం!**
**భీంపూర్‌లో 100 రోజుల ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించిన కలెక్టర్ రాజర్షి షా**
**గ్రామాల్లోనే క్షయ నిర్ధారణ పరీక్షలు..**

**ఆదిలాబాద్, మార్చి 24 (ప్రభాత సమాచారం)**
టీబీ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు భాగస్వాములు కలవాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా మంగళవారం భీంపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన "టీబీ ముక్త్ భారత్ అభియాన్" 100 రోజుల ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని, స్పెషలిస్ట్ మెడికల్ క్యాంపును ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ముందుగా పలువురు టిబి వ్యాధిగ్రస్తులు వారి అనుభవాలను, అభిప్రాయాలను కార్యక్రమంలో వెల్లడించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని 24 గ్రామాలను ఇప్పటికే టీబీ రహిత గ్రామాలుగా ప్రకటించామని, ఇందులో రెండు ఏళ్లుగా టీబీ కేసులు లేని టక్కుగూడ గ్రామానికి 'సిల్వర్ మెడల్' లభించిందని తెలిపారు. వచ్చే ఏడాది నాటికి మరిన్ని గ్రామాలు గోల్డ్ మెడల్ సాధించే దిశగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. క్షయ వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించడం కీలకమని, దగ్గు, బరువు తగ్గడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. వ్యాధి నిర్ధారణ అయిన వారు ఆరు నెలల పాటు క్రమం తప్పకుండా మందులు వాడితే టీబీ నుండి పూర్తిగా కోలుకోవచ్చని భరోసా ఇచ్చారు. ఇందుకోసం జిల్లా యంత్రాంగం అధునాతన 'హ్యాండ్‌హెల్డ్ ఎక్స్‌రే' యంత్రాలను అందుబాటులోకి తెచ్చిందని, ప్రజలు ఆసుపత్రుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా గ్రామాల్లోనే పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. అదేవిధంగా సామాజిక అంశాలపై సైతం దృష్టి సారించాలని, జిల్లాలో బాల్య వివాహాలను అరికట్టి 'బాల్య వివాహ రహిత పంచాయతీలు'గా తీర్చిదిద్దాలని సర్పంచులకు సూచించారు. అలాగే, మహిళలందరికీ సమగ్ర ఆరోగ్య పరీక్షల కోసం త్వరలోనే ప్రత్యేక హెల్త్ ప్రొఫైల్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని వెల్లడించారు. మూఢనమ్మకాలను నమ్మకుండా, వైద్య సేవల కోసం ప్రభుత్వ ఆసుపత్రులను సంప్రదించాలని ప్రజలను కోరారు. అనంతరం పలువురు టిబి వ్యాధిగ్రస్థులకు కళావతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిక్షయ్ మిత్ర కిట్ లను, టిబి నియంత్రణకు కృషి చేసిన సర్పంచ్ లకు, ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధు లకు ప్రశంస పత్రాలను అందజేశారు. తదుపరి టిబి నియంత్రణ అవగాహన ప్రచార వాహనాన్ని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన స్పెషలిస్ట్ మెడికల్ క్యాంపును సందర్శించి వైద్య సేవలపై రోగులను అడిగి తెలుసుకోవాలని, రెఫరల్ కేసులను నిరంతరం పర్యవేక్షించాలని వైద్యులకు సూచించారు. అదనపు వైద్యాధికారులు సాధన, మనోహర్, టిబి ప్రోగ్రామ్ అధికారి సుమలత, తహసిల్దార్ రమేష్, ఎంపీడీవో గోపాల కృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ నిర్మాణంలో యువత భాగస్వాములు కావాలి



**మొబైల్ ఫోన్లు, రీల్స్‌కు బానిసలు కావద్దు**
**జిల్లా కలెక్టర్ రాజర్షి షా పిలుపు**



**ఆదిలాబాద్, మార్చి 24 (ప్రభాత సమాచారం)**
వందేమాతరం గీతం మన భారతీయతకు, స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తికి ప్రతీక అని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. మంగళవారం స్థానిక అంబేద్కర్ కూడలిలో డా. హెచ్.వి. వజే సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక వందేమాతరం గీతాపాలన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించి, భారతమాత చిత్ర పటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వందేమాతరం కేవలం ఒక గీతం మాత్రమే కాదని, అది మన భారతీయతకు, స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తికి ప్రతీక అని కొనియాడారు. వికసిత్ భారత్ 2047, తెలంగాణ రైజింగ్ 2047 లక్ష్యాలను సాధించే దిశగా అభివృద్ధి బాటలో యువత పయనించలన్నారు. వచ్చే 25 ఏళ్లలో మన దేశంతో పాటు మన రాష్ట్రం ఆర్థికంగా, సామాజికంగా అగ్రగామిగా నిలవాలంటే నేటి విద్యార్థులే కీలకమని, మంచి పౌరులుగా ఎదిగి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని యువతకు పిలుపునిచ్చారు. నేటి కాలంలో విద్యార్థులు మొబైల్ ఫోన్లకు, రీల్స్ కు బానిసలవున్నారని, ఫోన్లను కేవలం ఆన్లైన్ స్టడీ మెటీరియల్ వంటి మంచి పనులకే పరిమితం చేయాలని సూచించారు. అనవసరమైన సామాజిక మాధ్యమాలతో సమయాన్ని వృథా చేసుకోవద్దని, క్రమశిక్షణతో కూడిన విద్యతో పాటు శారీరక దృఢత్వం కోసం క్రీడలపైనా దృష్టి సారించాలని విద్యార్థులకు వివరించారు. అనంతరం కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు, అధికారులు, పట్టణ ప్రముఖులు, ప్రజలు, విద్యార్థులతో కలిసి కలెక్టర్ సామూహిక వందేమాతరం గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో వాజే సమితి సభ్యులు ప్రఫుల్ వాజే, దేవన్న ప్రఫుల్ యాదవ్, పట్టణ ప్రముఖులు సుహాసిని రెడ్డి, వేదా వ్యాస్, దేవిదాస్ దేశ్పాండే, విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులు, సిబ్బంది, యువత, పాల్గొన్నారు.




# సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

**జన్నారం, మార్చి 24 (ప్రభాత సమాచారం)**
జన్నారం మండల కేంద్రంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించడం జరిగింది తెలంగాణ ప్రజా పాలనలో రైతును రాజును చేయాలనే లక్ష్యంతో రైతులకు రైతు భరోసా డబ్బులను విడుదల చేసిన సందర్భంగా నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షులు, ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు మంగళవారం జన్నారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముజాఫర్ అలీ ఖాన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవ శ్రీ వెడ్మ బొజ్జు పటేల్ చిత్రపటాలకి పాలాభిషేకం నిర్వహించారు కార్యక్రమంలో జన్నారం ా్వీజ చైర్మన్ దుర్గమ్ లక్ష్మీనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మేకల మాణిక్యం, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్రం మోహన్ రెడ్డి, సయ్యద్ ఇసాక్, అజ్మీర నందు నాయక్, జక్కు భూమేష్, మచ్చ శంకరయ్య, మామిడిపల్లి ఇందయ్య, ముత్యం సతీష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి గణేష్, గూగులావత్ రవి నాయక్, మెస్రం రాజ్ కుమార్ , మాదాడి హనుమంతరావు, ముత్యం రాజన్న, కంప సుధీర్ కుమార్, ఓజ్జల వామన్, శంకర్ గౌడ్, గాజుల సత్తయ్య, మండాడి నాణేశ్వర్, షాకీర్ అలీ, తీర్మాల గంగన్న, కట్కూరి రమేష్, పేరం శేఖర్, ఆరే శిరీష్ కుమార్, సీపతి కిషన్, యాతం నాగేష్, జునుగూరి దుర్గయ్య, రాజేష్ నాయక్, బండారు స్వామి, మరియు రైతులు పాల్గొన్నారు.

# కంప్యూటర్ టేబుల్‌ల వితరణ

**జన్నారం, మార్చి 24 (ప్రభాత సమాచారం)**
జన్నారం మండలంలోని కిష్టాపూర్ హైస్కూల్‌కు నాలుగు కంప్యూటర్ టేబుల్లని విరాళంగా ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు నోముల మధుసుదన్ గట్టు మహేష్ హనుమండ్ల నాగరాజు గాజుల దేవేందర్ ఓడిపెల్లీ రాజేష్ సురిమిళ్ళ భాస్కర్ మరియు ఉపాధ్యాయ బృందం ప్రధానోపాధ్యాయులు రాజన్న కమలాకర్ ప్రకాశ్ నాయక్ రాజన్న శర్మ తదితరులు పాల్గొన్నారు.



# అమ్మాయిల ఫోటోలు తీసిన వ్యక్తిపై షీ టీమ్ నిఘా

**ఆదిలాబాద్, మార్చి 24 (ప్రభాత సమాచారం)**
జూనియర్ కళాశాల విద్యార్థినుల ఫోటోలు, వీడియోలను అసభ్యకరంగా తీస్తూ వేధింపులకు పాల్పడుతున్న వ్యక్తిని ఆదిలాబాద్ టూటౌన్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఇదే ఘటనలో నిందితుడిపై దాడికి పాల్పడిన మరికొందరిపై కూడా పోలీసులు కేసులు నమోదు చేశారు. మంగళవారం టూటౌన్ ఇన్స్పెక్టర్ కె. నాగరాజు ఈ కేసుల వివరాలను వెల్లడించారు. పోలీసుల కథనం ప్రకారం.. పట్టణంలోని షాద్‌నగర్‌కు చెందిన తౌఫీక్ ఉల్లా ఖాన్ తన మొబైల్ ఫోన్‌లో కళాశాల విద్యార్థినుల ఫోటోలు, వీడియోలను అసభ్యకరంగా తీస్తున్నట్లు షీ టీమ్ గుర్తించింది. షీ టీమ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ నెల 19న టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. నిందితుడిని సోమవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు. అదే రోజు జరిగిన మరో ఘటనలో, నిందితుడు తౌఫీక్ ఉల్లా ఖాన్ వేదాంత్ అకాడమీ వద్ద ఉండగా బండారి సంతోష్, కార్తీక్, అక్షయ్‌తో పాటు మరికొందరు అతని వద్దకు వెళ్లారు. అతని సెల్‌ఫోన్‌లో యువతుల ఫోటోలు ఉన్నాయని ఆరోపిస్తూ బలవంతంగా ఫోన్ లాక్కొని, అతనిపై దాడికి పాల్పడ్డారు. బాధితుడి ఫిర్యాదు మేరకు చట్టాన్ని చేతిలోకి తీసుకున్న సదరు వ్యక్తులపై కూడా పోలీసులు కేసు నమోదు చేశారు.

# గురుకులంలో సీటు సాధించిన 22 మంది విద్యార్థులు

**జన్నారం, మార్చి 24 (ప్రభాత సమాచారం)**
ఎంపీపీ ఎస్ అక్కపల్లి గూడా పాఠశాలలో 22 మంది విద్యార్థులకు గురుకుల విద్యా సంస్థలో జరిగిన ప్రవేశపరీక్షకు అర్హత సాధించారు. ఇట్టి విద్యార్థులకు మండల విద్యాధికారి నడిమెట్ల విజయకుమార్ పాఠశాల యందు అభినందనలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో ఇన్ని సీట్లు సాధించడం రాష్ట్రస్థాయిలో మొట్టమొదటిసారి అని కొనియాడారు. ఎంపీపీ ఎస్ అక్క పెల్లిగూడా ప్రధానోపాధ్యాయులు జాజాల శ్రీనివాస్ గారిని, ఉపాధ్యాయులు కారుణ, మౌనిక, ఎస్ రాజశేఖర్, బి మహేష్, బి శ్రీకాంత్, సుదీప, శ్రీలత, నాజియాలను ఈ కార్యక్రమంలో అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెండ్లగూడ ఉపాధ్యాయులు జి శ్రీలత ఎం మంజుల పాల్గొన్నారు.





## ప్రభుత్వ బడుల విద్యార్థుల సామర్థ్యాల పెంపే

# లక్ష్యంగా విద్యా బోధన సాగాలి

**నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**సారంగాపూర్, మార్చి 24 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వ బడుల్లో, విద్యార్థుల సామర్థ్యాల పెంపుదలనే లక్ష్యంగా విద్యాబోధన సాగాలని జిల్లా కలెక్టర్ అభిలాష అన్నారు. మంగళవారం సారంగాపూర్ మండలం చించోలి బి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. వారితో మాట్లాడుతూ, మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారో లేదో వారిని అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు క్రమం తప్పకుండా బడికి రావాలని అన్నారు. ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు అన్ని శ్రద్ధగా వినాలని పేర్కొన్నారు. వేసవికాలం వల్ల మధ్యాహ్నం నుంచి పాఠశాలకు సెలవు ఉంటుందని, మధ్యాహ్నం వేళల్లో ఎండ అధికంగా ఉన్నందున విద్యార్థులు బయట తిరగకుండా ఇళ్లలోనే ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరు చక్కగా చదువుకొని జీవితంలో ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. భోజనశాల లేదన్న విషయం విద్యార్థులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, వెంటనే స్పందించిన కలెక్టర్ భోజనశాలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఉపాధ్యాయులతో మాట్లాడుతూ, ప్రతిరోజు విద్యార్థులందరికీ ప్రతిరోజు శుచి శుభ్రతలతో కూడిన నాణ్యమైన ఆహారాన్ని అందించాలని అన్నారు. పిల్లలకు ఎటువంటి సమస్యలు కలగకుండా చూసుకోవాలని వివరించారు. కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పాఠశాల ప్రాంగణం మొత్తం పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ, ఇప్పటివరకు పూర్తయిన పరీక్షలు, ఇంకా మిగిలి ఉన్న పరీక్షల వివరాలను వారిని అడిగి తెలుసుకున్నారు. మిగిలిన పరీక్షలన్నీ విజయవంతంగా పూర్తి చేయాలని ఆకాంక్షించారు. పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని అన్నారు. పరీక్షలపై ఎటువంటి భయం అవసరం లేదని, ప్రశాంతంగా పరీక్షలు రాయాలన్నారు. విద్యార్థులతో బోర్డుపై గణితం లెక్కలను చేయించారు. అనంతరం గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇంటిని పరిశీలించారు. ఇంటి నిర్మాణానికి సంబంధించి వివరాలను లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ఇంటి నిర్మాణం నాణ్యవంతంగా ఉందని ప్రశంసించారు. మిగతా పనినంతటిని త్వరితగతిన పూర్తి చేసి గృహప్రవేశం చేసుకోవాలన్నారు. ఈ తనిఖీలలో డీఈవో భోజన్న, తహసిల్దార్ సంధ్యారాణి, ఎంపీడీవో లక్ష్మీకాంత రావు, సర్పంచ్ సాయన్న, పంచాయితీ కార్యదర్శి సౌజన్య, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.







## విద్యార్థులకు షీ టీమ్ అవగాహన

**ఆసిఫాబాద్, మార్చి 24 (ప్రభాత సమాచారం)**
జిల్లా కేంద్రంలోని అబ్దుల్ కలాం పాఠశాలలో షీ టీమ్ ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ నితిక పంత్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ హసన్, షీ టీమ్ ఇన్‌చార్జ్ ఎస్సై భిక్కులాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్సై భిక్కులాల్ మాట్లాడుతూ... విద్యార్థులు తమ భద్రతపై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. అలాగే మొబైల్ ఫోన్ వినియోగం వల్ల కలిగే ప్రభావాలు, అధికంగా మొబైల్ ఉపయోగించడం వల్ల చదువుపై పడే ప్రభావం, ఆరోగ్య సమస్యల గురించి విద్యార్థులకు వివరించారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి అవగాహన కల్పించడంతో పాటు వ్యక్తిగత శుభ్రత ప్రాముఖ్యతను తెలియజేశారు. కానిస్టేబుళ్లు స్వప్న, రజని, వరలక్ష్మి, దినేష్ విద్యార్థులతో ముచ్చటిస్తూ వారి సందేహాలకు సమాధానాలు ఇచ్చారు. ఆత్మరక్షణ పద్ధతులపై అవగాహన కల్పిస్తూ బాలికలు ధైర్యంగా తమ సమస్యలను బయటపెట్టాలని, షీ టీమ్ ఎల్లప్పుడూ వారికి అండగా ఉంటుందని తెలిపారు.

## ప్రగతి ప్రణాళికను విజయవంతం చేద్దాం

**వాంకిడి, మార్చి 24 (ప్రభాత సమాచారం)**
ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగ్య స్వాములు కావాలని ఖమాన గ్రామ సర్పంచ్ సునీత అన్నారు. మంగళవారం వాంకిడి మండలం ఖమాన పంచాయతీ పరిధిలోని పోచమ్మ టెంపుల్ కాలనీ సమీపంలో ఉన్న మిషన్ భగీరథ నీటి ట్యాంకు వద్ద ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పంచాయతీ కార్యదర్శి, పంచాయతీ సిబ్బందితో కలిసి నీటి సరఫరా పైపులన్ మరమ్మత్తు, పరిసరాల పరిశుభ్రత పనులను చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మన చుట్టూ ఉన్న పరిసరాలు, వార్డులను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. తడి - పొడి చెత్తను వేరుగా చేసి చెత్త



డబ్బాలో వేయాలి అన్నారు. అలాగే మొక్కలను నాటి వాటిని సంరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచ కార్యదర్శి, గ్రామ పంచాయతీ సిబ్బంది, వార్డు సభ్యులు తదితరులు ఉన్నారు.

# సీసీ రోడ్డు పనులకు భూమి పూజ



**వాంకిడి, మార్చి 24 (ప్రభాత సమాచారం)**
గ్రామాన్ని ఆదర్శంగా నిలుపుతామని మండలంలోని బంబార గ్రామ సర్పంచ్ కృష్ణాజి అన్నారు. మంగళవారం గ్రామపంచాయతీ పరిధిలోని గోండు కొసార గ్రామంలో ఉపాధి హామీ నిధులు రూ.3 లక్షలతో నిర్మించ తలపెట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుర్నులే నారాయణతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... గ్రామపంచాయతీలో మౌలిక వసతుల కల్పన పై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జాడే సంతోష్, కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు గురునులే మెంగజి, డికొండ మహేష్, కర్పెత రామచందర్, సెల్వాట్ కార్ పెట్టు, వాడై దుర్గాజీ, మెంగు పటేల్, గోపాల్ సోయం, దౌలత్ రావ్, ఫీల్డ్ అసిస్టెంట్ రామకృష్ణ చారి, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## భూదందా

**రూ.50 లక్షల డిమాండ్ - ముగ్గురు అరెస్ట్**
**మావల సర్వే నెం.167/1 భూమిపై అక్రమ ప్రవేశం**
**యజమానికి ప్రాణహాని తలపెడతామని బెదిరింపులు**
**ప్రధాన నిందితుడు బొజ్జ అజయ్‌తో పాటు మరో ఇద్దరు రిమాండ్‌కు.. ఒకరు పరారీ**

మావల, మార్చి 24 (ప్రభాత సమాచారం):
భూమిని ఆక్రమించుకోవడమే కాకుండా, యజమానిని బెదిరించి రూ.50 లక్షలు వసూలు చేయాలని చూసిన నలుగురు వ్యక్తుల ముఠా గుట్టును మావల పోలీసులు రట్టు చేశారు. ఈ కేసుకు సంబంధించి ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించగా, మరొకరు పరారీలో ఉన్నారు. మంగళవారం మావల ఎస్‌హెచ్‌ఓ రాహుల్ కాంత్ ఈ కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. మావల గ్రామంలోని సర్వే నెం. 167/1కు సంబంధించిన భూమి విషయంలో ఈ వివాదం మొదలైంది. మార్చి 1వ తేదీన నిందితులు బొజ్జ అజయ్, గంగుల కిరణ్, పిరంగి యోగేష్, రాజ్ సిద్ధార్థ్‌లు కలిసి బాధితుడు రాకేష్ శర్మకు చెందిన భూమిలోకి అక్రమంగా ప్రవేశించారు. సదరు భూమి తమదేనంటూ హల్చల్ చేయడమే కాకుండా, సెటిల్మెంట్ చేసుకోవాలంటే రూ.50 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. డబ్బులు ఇవ్వకపోతే చంపేస్తామని బాధితుడిని తీవ్రంగా బెదిరించారు. స్థానికులు వారించే ప్రయత్నం చేసినప్పటికీ నిందితులు వెనక్కి తగ్గకుండా తమ ఆగడాలను కొనసాగించారు. బాధితుడు రాకేష్ శర్మ మార్చి 21న ఇచ్చిన ఫిర్యాదు మేరకు మావల పోలీసులు క్రైమ్ నెం.186/2026 కింద వివిధ సెక్షన్ల ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. విచారణలో భాగంగా పోలీసులు ముమ్మర గాలింపు చేపట్టి ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. బొజ్జ అజయ్: ప్రధాన నిందితుడి వద్ద నుంచి ఒక 'ఆపిల్ ఐఫోన్' స్వాధీనం చేసుకున్నారు. గంగుల కిరణ్, పిరంగి యోగేష్: వీరిద్దరి నుంచి ఒప్పో, రియల్‌మీ మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. విచారణలో ప్రధాన నిందితుడు బొజ్జ అజయ్ గతంలోనూ ఇలాంటి పలు భూవివాదాలు, నేరాల్లో పాల్గొన్నట్లు పోలీసులు గుర్తించారు. బాధితుడి భూమిని ఆక్రమించేందుకు వీరు ముందుగానే పక్కాగా కుట్ర పన్నినట్లు తేలింది. నిందితులను న్యాయస్థానంలో హాజరుపరచగా, కోర్టు వారికి రిమాండ్ విధించింది. పరారీలో ఉన్న మరో నిందితుడు రాజ్ సిద్ధార్థ్ కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయని ఎస్‌హెచ్‌ఓ తెలిపారు. ప్రజల ఆస్తి హక్కులను కాపాడటమే పోలీసుల ప్రథమ కర్తవ్యమని మావల ఎస్‌హెచ్‌ఓ రాహుల్ కాంత్ ఐపీఎస్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. భూదందాలకు పాల్పడినా, బెదిరింపులకు దిగినా ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదన్నారు.



## మెనూ తప్పితే చర్యలు తప్పవు

**ఆశ్రమ పాఠశాల తనిఖీలో కలెక్టర్ సీరియస్!**
**అందర్ బంద్ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా..**
**నాణ్యమైన భోజనం.. స్వచ్ఛమైన నీరు అందించాలి**

**ఆదిలాబాద్, మార్చి 24 (ప్రభాత సమాచారం)**
మెనూ ప్రకారం భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు. మంగళవారం భీంపూర్ మండలం అందర్ బంద్ గ్రామంలోని ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని వంట గది, సరుకు నిల్వల గది, భోజన శాల, వసతి గృహాలను పరిశీలించి మెనూ ప్రకారం భోజనం అందించాలని, ఎప్పటికపుడు రిజిస్టర్ లో వివరాలు నమోదు చేయాలని సూచించారు. ఆర్ఓ ప్లాంట్ నీటి నాణ్యతను క్వాలిటీ మీటర్ తో కొలిచి చూశారు. స్టోర్ రూమ్ లో బియ్యం,గుడ్ల



నాణ్యతను పరిశీలించి నాణ్యత లేని వాటిని తిరిగి పంపించాలని ఆదేశించారు. అనంతరం వైద్య బృందం అధికారులను విద్యార్థుల ఆరోగ్య పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ పరిశీలనలో తహసీల్దార్ రమేష్, హెచ్ డబ్ల్యు ఓ జ్ఞానేశ్వర్, వైద్యులు, పాల్గొన్నారు.




# రైతు భరోసా నిధులను రైతులు డ్రా చేసుకునేలా పూర్తి స్వేచ్ఛనివ్వాలి

## ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా

**ఆదిలాబాద్, మార్చి 24 (ప్రభాత సమాచారం)**
రైతు భరోసా నిధులను రైతులు డ్రా చేసుకునేలా పూర్తి స్వేచ్ఛనివ్వాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా బ్యాంక్ అధికారులకు స్పష్టం చేశారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో లీడ్ బ్యాంక్ కార్యాలయం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి జిల్లా సంప్రదింపుల కమిటీ, జిల్లా స్థాయి సమీక్షా కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షత నిర్వహించారు. ముందుగా లీడ్ బ్యాంక్ మేనేజర్ ఉత్పల్ కుమార్ జిల్లా నివేదిక వివరిస్తూ, ప్రయారిటీ సెక్టర్ డిపాజిట్ క్రింద రూ.4678.87 కోట్లు, ప్రయారిటీ సెక్టర్ అడ్వాన్సెస్ కింద రూ.7991.86 కోట్లు ఖర్చు చేయడం జరిగిందని వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించి నిధుల పంపిణీలో బ్యాంకర్లు ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసే ప్రక్రియలో ఎటువంటి ఆటంకాలు సృష్టించకూడదని, రైతులు తమకు కావాల్సినప్పుడు ఆ నగదును డ్రా చేసుకునేలా పూర్తి స్వేచ్ఛనివ్వాలని బ్యాంక్ అధికారులకు స్పష్టం చేశారు. జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఆర్థిక బలోపేతానికి కొత్తగా ఏర్పడే స్వయం సహాయక సంఘాల ఖాతాలను, దివ్యాంగులు, వృద్ధులు, కిశోర బాలికల సంఘాల ఖాతాలను డిసిసిబి లోనే ప్రారంభించాలా చూడాలని సూచించారు. పర్యావరణ హిత ఇంధన వనరులను ప్రోత్సహించేందుకు 'పీఎం సూర్య ఘర్' (రూఫ్ టాప్ సోలార్), 'పీఎం కుసుమ్' పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. రూఫ్ టాప్ సోలార్ ఏర్పాటుకు ప్రభుత్వం దాదాపు 78,000 వరకు సబ్సిడీ అందిస్తోందని, దీనిని బ్యాంకర్లు తమ లోన్ పోర్ట్‌ఫోలియోలో ముఖ్యమైన భాగంగా చేర్చుకోవాలని పేర్కొన్నారు. వ్యవసాయ రంగంలో ఆధునికతను పెంచేందుకు అగ్రికల్చర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ ద్వారా అగ్రికల్చర్ డ్రోన్ల కొనుగోలుకు 40% సబ్సిడీ, వడ్డీ రాయితీతో కూడిన రుణాలు అందించాలని బ్యాంకర్లను కోరారు. మహిళా సాధికారత కోసం ఇందిరా మహిళా శక్తి పథకం కింద టైలరింగ్, మగ్గం పని, ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీ, జనపనార సంచుల తయారీ వంటి అంశాల్లో శిక్షణ పొందిన వారికి బ్యాంకులు ఆర్థికంగా అండగా నిలవాలని సూచించారు. భూమి రిజిస్ట్రేషన్ల సమయంలో బ్యాంక్ ఛార్జ్ ఉన్న భూములపై తలెత్తుతున్న సాంకేతిక సమస్యల పరిష్కారానికి తహసీల్దార్లతో సమన్వయం చేసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. పీఎం స్వ నిధి స్ట్రీట్ వండర్స్ కు అధికంగా సహాయం చేయాలని బ్యాంకు



అధికారులకు సూచించారు. పీఎంఈజీపి, పీఎం ఎఫ్ఎంబి, పీఎం విశ్వకర్మ పురోగతిపై సమీక్షించారు. అనంతరం నాబార్డ్ రూపొందించిన 2026-27 ఆదిలాబాదు జిల్లా ఆర్థిక సంవత్సరపు 'పొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్' పుస్తకాన్ని కలెక్టర్, పిఓ ఆవిష్కరించారు. ఈ సమీక్షా సమావేశంలో ఐటిడిఎ పీఓ యువరాజ్ మర్మాట్, డిఆర్డీఓ రవీందర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి మనోహర్, పశు సంవర్ధక శాఖ అధికారి రామారావు, వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్, ఆర్.బి.ఐ ఎజిఎం యశ్వంత్ సాయి, నాబార్డ్ డిడియం అబ్దుల్ రావుఫ్, ౧+దీ ఆర్ఎం గిరి నాయక్, సిఈఓ రవి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




## సిర్పూర్ (టి) ఎస్సైగా సాగర్ బాధ్యతల స్వీకరణ

**సిర్పూర్ (టి), మార్చి 24 (ప్రభాత సమాచారం)**
కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) పోలీస్ స్టేషన్‌లో నూతన ఎస్సైగా డి. సాగర్ మంగళవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇంతకు ముందు ఇక్కడ పనిచేసిన ఎస్సై కమలాకర్ బదిలీ కావడంతో ఆయన స్థానంలో డోలకాశి సాగర్‌ను నియమించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం పోలీస్ సిబ్బంది, స్థానికులతో కలిసి పనిచేసి శాంతి భద్రతలను కాపాడేందుకు కృషి చేస్తానని తెలిపారు.

## అడవి పంది దాడిలో వ్యక్తికి గాయాలు

**ఆసిఫాబాద్, మార్చి 24 (ప్రభాత సమాచారం)**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్ పేట్ మండలంలోని అగర్ గూడ అటవీ ప్రాంతంలో అటవీ పంది దాడిలో ఎనిమల్ ట్రాకర్ బామడ్ల సాగర్ కు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం అగర్ గూడ అటవీ ప్రాంతంలో మంగళ వారం రాత్రి మంటలు వ్యాపించాయి. మంటల వ్యాప్తిని పరిశీలించేందుకు సాగర్ అటవీ ప్రాంతంలో వెళ్లగా ఒక్కసారిగా అటవీ పంది దాడి చేయడంతో అతని కుడి ఎడుమ చేతికి తీవ్ర గాయాలయ్యాయి.

# దివ్యాంగుల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలి

**ఆదిలాబాద్, మార్చి 24 (ప్రభాత సమాచారం)**
తెలంగాణ రాష్ట్రంలో దివ్యాంగుల ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, అలాగే ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో దివ్యాంగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ శాసనసభాపక్ష ఉపనేత, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ దివ్యాంగుల తో కలిసి ఎమ్మెల్యే క్వార్టర్స్ నుంచి అసెంబ్లీ వరకు కాలి నడకన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దివ్యాంగుల సమస్యలపై అసెంబ్లీలో అత్యవసర చర్చ జరిపి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. దివ్యాంగులకు సంబంధించిన రిజర్వేషన్లను సమర్థవంతంగా అమలు చేయాలని, నెలవారీ పెన్షన్‌ను పెంచాలని, అలాగే పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ తక్షణమే మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. అదనంగా, దివ్యాంగులు ఎదుర్కొంటున్న ఇతర సమస్యలను కూడా ప్రభుత్వం అత్యవసరంగా పరిష్కరించాలని డిమాండ్



చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ దివ్యాంగుల సంఘం నాయకులు ఎమ్మెల్యే పాయల్ శంకర్ ను కలిసి తమ సమస్యలను వివరించి, ఈ అంశాలన్నింటిని శాసనసభలో ప్రస్తావించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం సాధించాలని వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ముథోల్ ఎమ్మెల్యే రామారావు పాటిల్, కాగజ్‌నగర్ ఎమ్మెల్యే హరీష్ బాబు పాల్వాయి, నిజామాబాద్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా, దివ్యాంగుల సంఘం రాష్ట్ర నాయకులు ముక్తాపురె అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# వాంకిడిలో ఇంధనం కొరత

**వాంకిడి, మార్చి 24 (ప్రభాత సమాచారం)**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని పలుప్రాంతాల్లో గతకొన్ని రోజులుగా గ్యాస్ తో పాటు ఇంధనం కొరత ప్రజలను వేధిస్తోంది. వాంకిడి హెచ్ పీ పెట్రోల్ బంకులో నిన్నటి నుంచి నో స్టాక్ బోర్డు ఏర్పాటు చేయడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వాంకిడి మండలంలో రెండు పెట్రోల్ బంకులు ఉండగా బంబార పెట్రోల్ బంకులో మాత్రమే ఇంధనం అందుబాటులో ఉండటంతో అక్కడ భారీగా వాహనాల రద్దీ కనిపించింది. పెట్రోల్ డీజిల్ కోసం బైక్ లు, ఆటోలు కార్లు వెచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో మరి కొంతమంది వాహనదారులు వేచి ఉండలేక బ్లాక్ మార్కెట్ లో కోనుగోలు చేసుకుంటున్నారు. ఇంధనం సరఫరాలో జాప్యం వల్ల ఇబ్బందులు తలెత్తుతాయని పెట్రోల్ బంక్ నిర్వాహకులు తెలిపారు.




## విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందిస్తాం

**నిర్మల్, మార్చి 24 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో విద్యుత్ వినియోగదారులకు వేసవికాలంలో కరెంట్ సరఫరాలో మెరుగైన సేవలు అందించాలని, టీజీఎన్‌పీడీసీఎల్ హన్మకొండ ఆపరేషన్స్ డైరెక్టర్ టి.మధుసూదన్ చీఫ్ ఇంజనీర్ (ఆపరేషన్-1) బి.అశోక్ విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పెన్షనర్ల భవన్లో విద్యుత్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. నిరంతర విద్యుత్ సరఫరా అందించడంపై ప్రధానంగా దృష్టి పెట్టాలన్నారు. 33, 11 కేవీ ఫీడర్లకు ప్రత్యామ్నాయ విద్యుత్ సరఫరా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. దెబ్బతిన్న డీటీఆర్‌లను శాఖకు చెందిన వాహనాల ద్వారా ఉచితంగా తరలించాలని పేర్కొన్నారు. అలాగే ఫెయిల్ అయిన ట్రాన్స్‌ఫార్మర్లను యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు చేయాలని ఆదేశించారు. వేసవి కాలానికి అనుగుణంగా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఓవర్‌లోడ్ నివారణ కోసం కొత్త ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు చేయాలని సూచించారు. వినియోగదారులకు 1912 ద్వారా మెరుగైన సేవలు అందించాలని సూచించారు. భద్రతా అవగాహన కార్యక్రమాలు, పల్లె బాట నిర్వహణపై దృష్టి పెట్టాలని తెలిపారు. అదేవిధంగా ప్రమాదకర ప్రాంతాల గుర్తింపు చేసి, వాటి మరమ్మత్తులను త్వరితగతిన పూర్తి చేయాలని, సౌర విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించాలని ఆదేశించారు.

## బడ్జెట్లో విద్యాశాఖకు 20 శాతం నిధులు ఇవ్వాలి

**నిర్మల్, మార్చి 24 (ప్రభాత సమాచారం)**
రాష్ట్ర ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యాశాఖ కు 20% నిధులను కేటాయించే విధంగా పున పరిశీలన చేయాలని టిఎస్టియు జిల్లా అధ్యక్షులు ఆరేపల్లి విజయకుమార్ డిమాండ్ చేశారు. ఈ ఆర్థిక సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యాశాఖ కు అరకురని నిధులు కేటాయించడం వల్ల ప్రభుత్వ విద్య మౌలిక సదుపాయాలు దూరమవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు.

# దేశ సంస్కృతి, సాంప్రదాయాలను కపాడుకుందాం

## మ్యాదరిపేట నుంచి ముత్యంపేటకు హనుమాన్ శోభయాత్ర

**దండేపల్లి, మార్చి 24 (ప్రభాత సమాచారం)**
భారతదేశంలో విభిన్న హిందూ సంస్కృతి సంప్రదాయాలకు నిలయ మని భిన్నత్వంలో ఏకత్వమని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షు డు రఘునాథ్ వెరబెల్లి అన్నారు. మంగళవారం హను మాన్ దీక్షాపరులు, హిందువులు, భక్తుల ఆధ్వర్యంలో మ్యాదరిపేట నుంచి ముత్యంపేట వరకు హనుమాన్ శోభాయాత్ర చేపట్టారు. ముందుగా మ్యాదరిపేట హ నుమాన్ మందిరంలో ప్రత్యేక పూజలు చేపట్టి అక్కడి నుంచి దండేపల్లి, వెంకటాపూర్, చెల్కగూడ ముత్యం పేట వరకు దీక్షాపరుల నృత్యాలతో మహా శోభయాత్ర కొనసాగింది. అనంతరం ముత్యంపేట దుర్గ ఫంక్షన్ హాల్‌లో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజల నడుమ సాము హిక హనుమాన్ చాలీసా పారాయణం చేపట్టారు. అ నంతరం స్వాములకు భిక్ష కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా రఘనాథ్ హాజరై మాట్లాడుతూ ప్రతీ ఒక్క హిందువు సోదర భావంతో మెలగాలని, యువత సన్మార్గంలో నడుస్తూ సంస్కృతి సంప్రదాయాలను కాడుకోవాలన్నారు. ఏదేశంలో లేని సంస్కృతి సంప్రదాయాలు మన దేశానికి సొంతమ న్నారు. ఈశోభాయాత్రలో పెద్ద ఎత్తున హనుమాన్ స్వాములు భక్తులు, హిందువులు అధిక సంఖ్యలో తర లివచ్చి హిందువుల ఐక్యత చాటుకున్నారు. మండలం లోని వివిధ గ్రామాలను నుంచి హనుమాన్ దీక్షపరు లు ర్యాలీలో పాల్గొనడంతో రహదారింత కాషాయ మంగా మారింది.



కార్యక్రమంలో బీజేపీ మండల అధ్య క్షుడు రవిగౌడ్, జిల్లా నాయకులు రాజయ్య, ప్రదాన కార్యదర్శు సంతోష్, అనిల్, నాయకులు సురేందర్, తు లసి, శ్రీనివాస్, సత్యనారాయ ణ, వెంకటేశ్వర్లు లక్ష్మణ్, మహేష్, శ్రీనివాస్, వెంకటేష్, శేఖర్, దీక్షపరులు, భక్తులు, హిందువులు పాల్గొన్నారు.





## క్షయ వ్యాధిని ముందుగా
# గుర్తిస్తే నయం చేయవచ్చు

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, మార్చి 24 (ప్రభాత సమాచారం)**
క్షయ వ్యాధి లక్షణాలను ముందుగా గుర్తించినట్లయితే నయం చేయవచ్చని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం టి. బి. ముక్త్ భారత్ అభియాన్ 100 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని మందమర్రి మండలం అందుగులపేట గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. సుధాకర్ నాయక్ అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ క్షయ వ్యాధి లక్షణాలను ముందుగా గుర్తించినట్లయితే నయం చేయవచ్చని తెలిపారు. 100 రోజుల పాటు క్షయ వ్యాధి నియంత్రణలో భాగంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని, తెమడ పరీక్ష, ఎక్స్ రే తీసుకోవడం ద్వారా క్షయ వ్యాధిని గుర్తించవచ్చని, సరైన సమయంలో చికిత్స అందించినట్లయితే పూర్తిగా నివారించే అవకాశం ఉంటుందని తెలిపారు. జిల్లావ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయితీల పరిధిలో పరీక్షలు, చికిత్స, అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, ప్రజలు స్వచ్ఛందంగా భాగస్వాములు అయినట్లయితే వ్యాధి నివారణ మరింత సులభతరం అవుతుందని తెలిపారు. క్షయ ప్రభావిత ప్రాంతాలలో 14 సంవత్సరాల పైబడిన వారందరికీ పరీక్షలు చేయడం జరుగుతుందని, మధుమేహం, రక్తపోటు, రక్తహీనత, పోషకాహార లోపం, క్యాన్సర్ వంటి అసంక్రమణ వ్యాధులను గుర్తించడం ద్వారా క్షయ వ్యాధిని ముందుగానే గుర్తించి చికిత్స చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ సకాలంలో పౌష్టిక ఆహారం తీసుకోవడం ద్వారా శరీరంలో రోగ నిరోధక శక్తి పెంపొందించుకోవచ్చని, ప్రజలు సొంత ఆలోచనతో మందులు వినియోగించకూడదని, ప్రజల సౌకర్యార్థం జిల్లాలో ఆరోగ్య ఉప కేంద్రాలు, ప్రాథమిక, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, బస్తీ దవాఖాన, పల్లె దవాఖాన, ప్రభుత్వ సాధారణ ఆసుపత్రులు, ప్రభుత్వ వైద్య కళాశాల ద్వారా ఉచితంగా సేవలు అందించడం జరుగుతుందని, వైద్యుల సలహా మేరకు మాత్రమే మందులు వినియోగించాలని తెలిపారు. క్షయ వ్యాధి నివారణలో భాగంగా ఆరోగ్య ఉపకేంద్రాల వైద్యులు, సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలకు ప్రత్యేక శిక్షణ అందించడం జరిగిందని తెలిపారు. వ్యాధి పూర్తిగా నయం అయ్యేవరకు తప్పనిసరిగా వైద్యుల సూచన ప్రకారం మందులను వినియోగించాలని, వ్యాధి నయం అయిన తరువాత వైద్య పరీక్షల నివేదిక అనంతరం వైద్యుల సూచన మేరకు మాత్రమే మందుల వినియోగం ఆపాలని తెలిపారు. క్షయ వ్యాధిగ్రస్తులకు కీలు ఫౌండేషన్ ద్వారా డా. రాజ్ కిరణ్ సంస్థ ద్వారా న్యూట్రిషన్ కిట్లను అందించడం జరిగిందని, ఈ కిట్లు వినియోగించడం ద్వారా వ్యాధిని ఎదుర్కొనవచ్చని తెలిపారు. క్షయ వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం నిశ్చయ భూషణ్ యోజన క్రింద ప్రతి నెల 1 వేయి రూపాయలు పోషణ మధ్యము చికిత్స కాలం వరకు అందించడం జరుగుతుందని తెలిపారు. క్షయ





వ్యాధిగ్రస్తులు దగ్గిన, తుమ్మిన క్షయ క్రిములు బయటకు వస్తాయని, మాస్క్ ధరించినట్లయితే నియంత్రించవచ్చని, సాధ్యమైనంత వరకు గాలి, వెలుతురు ఉన్న ప్రాంతాలలో ఉండాలని తెలిపారు. జిల్లాలో 759 మంది క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించి చికిత్సలు అందించడం జరుగుతుందని, పోషకాహారం కోసం డి బి టి ద్వారా 150 మంది రోగులకు 6 వేల రూపాయల చొప్పున పోషకాహారం కోసం అందించడం జరుగుతుందని తెలిపారు. స్వచ్ఛంద సంస్థల సమన్వయంతో ప్రజలలో వ్యాధి నివారణ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి వ్యాధిగ్రస్తులను తొందరగా గుర్తించడం, సమయానికి మందులు అందించడం జరుగుతుందని, జిల్లాలోని రోగులకు పోషకాహారం అందే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని, క్షయ వ్యాధి రహిత జిల్లాగా మంచిర్యాలను తీర్చిదిద్దుదామని తెలిపారు. అనంతరం ప్రపంచ క్షయ దినోత్సవం సందర్భంగా జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన ఆరోగ్య సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు. అనంతరం పొన్నారం గ్రామంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజేశ్వర్ తో కలిసి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు తీరును పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి లబ్ధిదారులకు సరైన అవగాహన కల్పించి నిబంధనల ప్రకారం ఇండ్లు నిర్మించుకునేలా వివరించాలని, పనులు త్వరగా పూర్తిచేసేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. గ్రామంలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, అంతర్గత రహదారులు, మురుగు కాలువల వ్యవస్థను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారికి జరిమానా విధించాలని తెలిపారు. గ్రామంలో నర్సరీని సందర్శించి వేసవి అయినందున సకాలంలో నీటిని అందించి మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ సతీష్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజేశ్వర్, వైద్యాధికారులు డా. అరుణ శ్రీ, డా. రమేష్, మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, సి పి ఓ లు, ఆశ, ఆరోగ్య కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## మెరుగైన వైద్య సేవలు అందించాలి

**పెంచికల్‌పేట, మార్చి 24 (ప్రభాత సమాచారం)**
ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ హరిత అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు రిజిస్టర్‌లను, మందుల నిలువల గదిని, ఆపరేషన్ థియేటర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైద్య సిబ్బంది సమయపాలన పాటించి వైద్యం కోసం వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. సమయపాలన, అనుమతి లేకుండా గైర్హాజరయ్యే సిబ్బందిపై చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం మండల కేంద్రంలోని కేజీబీవీ విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు పట్టిక, మెనూ పట్టిక, సరుకుల నిలువ గది, వంట గదిని పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన భోజనాన్ని వడ్డించాలని సూచించలచారు. విద్యాలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. విద్యార్థులకు నాణ్యతతో కూడిన బోధనను అందించాలని చెప్పాపరు. విద్యార్థుల ఆరోగ్యంపై దృష్టి సారించాలని విద్యార్థులకు అర్థమయ్యే పద్ధతిలో బోధించాలన్నారు. అంతకు ముందు మండలంలోని బొంబాయిగూడ గ్రామంలో గల ఆదర్శ అంగన్‌వాడీ కేంద్రాన్ని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలిని ఎంత మంది గర్భిణులు ఉన్నారని, వారిలో డెలవరీకి ఎంత మంది ఉన్నారని వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## టీబీ ముక్త్ భారత్‌కు కృషి చేయాలి

**ఆసిఫాబాద్, మార్చి 24 (ప్రభాత సమాచారం)**
టీబీ ముక్త్ భారత్ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని డీఎంహెచ్‌వో సీతారాం అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రపంచ క్షయవ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా మంగళవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'అవును మనం టీబీనీ అంతరం చేయగలం' అన్న నిదానం మనందరిలో ఆత్మవిశ్వాసం నింపుతుందని చెప్పారు. సరైన చికిత్స ప్రభుత్వ సహకారం, ప్రజల భాగస్వామ్యంతో టీబీ ముక్త్ భారత్ సాధ్యమేనని అన్నారు. రెండు వారాల కంటే ఎక్కువ రోజులు దగ్గు వస్తే ఆలస్యం చేయకుండా వెంటనే స్ఫూటం పరీక్ష చేయించుకోవాలని సూచించారు. దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు తప్పకుండా చేతి రుమాలు వాలన్నారు. నివాస ప్రాంతాల్లో కూడా గాలి, వెలుతురు, సూర్యరశ్మి దారళంగా వచ్చేలా కిటీకీలు తెరిచి ఉంచాలని తెలిపారు. పౌష్టిక ఆహారం, పాటు, పండ్లు ఆకు కూరలు, పప్పులు తినడం వల్ల కూడా రోగనిరోధక శక్తిని పెంచుకోవచ్చని తెలిపారు. టీబీ రోగులను ప్రేమగా చూడాలని డీఎంహెచ్‌వో సూచించారు. వారి పట్ల వివక్ష చూపకుండా చికిత్స తీసుకునే విధంగా వారిని ప్రోత్సహించాలని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ వినయ్, డాక్టర్ వెంకటేష్, జిల్లా సమన్వయకర్త పవన్, సూపర్‌వైర్, ఏఎన్‌ఎంలు తదితరులు పాల్గొన్నారు. వాంకిడి మండలంలో ప్రపంచ క్షయవ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా డాక్టర్ అయేషా, డాక్టర్ రియాజ్‌ల ఆధ్వర్యంలో వాంకిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి జాతీయ రహదారి వరకు మంగళవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలని అన్నారు. సరైన చికిత్స ప్రభుత్వ సహకారం, ప్రజల బాగస్వామ్యంతో టీబీ ముక్త్ భారత్ సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు. బెజ్జూరు మండలంలో క్షయవ్యాధి నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బెజ్జూరు వైద్యాధికారులు డాక్టర్ శ్రావణ్, శ్రీనివాస్ అన్నారు. ప్రపంచ



క్షయవ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలోని ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించి క్షయవ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్షయవ్యాధికి ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత వైద్యం, మందులు ఉన్నాయని చెప్పారు. వ్యాధిగ్రస్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నానరు. క్షయవ్యాధి ప్రమాదకరమైనది కాదని, దాన్ని నిర్లక్ష్యం చేస్తే మాత్రం ప్రమాదకరంగా మారుతుందని తెలిపారు. క్షయవ్యాధి సోకిన వారు ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకోవాల న్నారు. అనంతరం ర్యాలీ, ప్రతిజ్ఞ నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్‌ఈవో వెంకన్న, స్టాఫ్ నర్సులు వాణి, రజిత, సుజాత, వందన, ఎల్‌టీ రాజావర్ధన్, డాటా ఎంట్రీ ఆపరేటర్ ధనుంజయ్, ఏఎన్‌ఎం రాంబాబు, మేఘన తదితరులు పాల్గొన్నారు. దహెగాం మండలంంలో క్షయవ్యాధి ప్రమాదకరమైనది కాదని వైద్యాధికారిణి అశ్విని అన్నారు. ప్రపంచ క్షయవ్యాధి నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలో వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు. లింగాపూర్ మండలంలో క్షయవ్యాధి ప్రమాదకరమైనది కాదని డాక్టర్ ఉదయ్ కిరణ్ అన్నారు. మండలంలోని చోర్‌పల్లి సిర్పూర్(యు) ఆరోగ్యాకేంద్రాల్లో ప్రపంచ క్షయ వ్యాధి నివారణా దినోత్సవం సంధర్బంగా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ మధుకర్, కృపావాణి, సంతోష్‌రాజు, రంజిత్‌కుమార్, అరుణా, చంద్రకళ, స్థానిక సర్పంచ్ మర్సకోల్లా అనుసూయ జుగాదిరావు పాల్గొన్నారు.



## ఏడుగురు పేకాటరాయుళ్లు అరెస్ట్

**జన్నారం, మార్చి 24 (ప్రభాత సమాచారం)**
జన్నారం మండల కేంద్రంలో పేకాడుతున్న ఏడుగురు వ్యక్తులను అరెస్టు చేశామని లక్షెట్టిపేట సీఐ రమణమూర్తి తెలిపారు. సోమవారం రాత్రి జన్నారంలోని ఒక ఫంక్షన్ హాల్లో కొందరు పేకాట ఆడుతున్నారని వచ్చిన సమాచారం మేరకు తమ సిబ్బందితో కలిసి దాడి చేశామన్నారు. ఈ సందర్భంగా ఏడుగురు వ్యక్తులను అరెస్టు చేశామని, మరో ఇద్దరు పరారీలో ఉన్నారన్నారు. పేకాడుతున్న వ్యక్తుల నుండి రూ. 30,270 నగదు, ప్లేకార్డ్స్, 6 సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నామన్నారు ఎవరైనా పేకాట ఆడుతున్నారని సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని పేకాట స్థావరాలపై ఉక్కుపాదం మోపుతున్నామని ఎంతటి వారినైనా ఉపేక్షించేదిలేదని అన్నారు పేకాటరాయుళ్ల అరెస్టులో చాకచక్యంగా వ్యవహరించిన పోలీసు సిబ్బందిని సీఐ రమణమూర్తి అభినందించారు అదేవిధంగా గ్రామాలలో దొంగతనాలు ఎక్కువైనందున మహిళలు జాగ్రత్తగా ఉండాలని అవసరమైతే సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు.



## కోదండరామాలయం పరిసరాల్లో పారిశుద్ధ్య పనులు

**ఆసిఫాబాద్, మార్చి 24 (ప్రభాత సమాచారం)**
శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని జనకాపూర్లోని శ్రీ కోదండరామాలయం వద్ద మంగళవారం మున్సిపల్ ఆధ్వర్యంలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు చేపట్టారు. ఈ పనులను మున్సిపల్ చైర్మన్ ఆకాష్, వైస్ చైర్మన్ ఎండీ అహ్మద్, మున్సిపల్ కమిషనర్ గజానంద్, స్థానిక కౌన్సిలర్లతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఆకాష్, వైస్ చైర్మన్ ఎండీ అహ్మద్ మున్సిపల్ సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు. ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, వేడుకల కోసం వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల మౌలిక వసతులు కల్పించాలని ఆదేశించారు.

## బుద్ధ విహార్‌లో భీమ్ దీక్షలు

**నిర్మల్, మార్చి 24 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా కేంద్రంలోని నిర్మల్ బుద్ధ విహార్‌లో నిర్మల్ బుద్ధ విహార్ కమిటీ ఆధ్వర్యంలో 9వ రోజు కొనసాగిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భీమ్ దీక్ష జ్ఞాన దీక్షలు చేపట్టారు ముందుగా గౌతమ బుద్ధుడు విగ్రహానికి, అంబేద్కర్ చిత్రపటానికి, జ్యోతి ప్రజ్వలన చేసి పూలమాలలు వేసి పంచశీల ప్రార్థన చేశారు. 8 మంది ఉపాసకులు 1 దీక్షలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ బుద్ధ విహార్ కమిటీ అధ్యక్షులు కుంటోల్ల వెంకటస్వామి, ప్రధాన కార్యదర్శి మధుకర్ మునేశ్వర్, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు బత్తుల రంజిత్ కుమార్ ఉన్నారు.



## ఆహ్వాన పత్రం అందజేత

**ముథోల్, మార్చి 24 (ప్రభాత సమాచారం)**
నర్సాపూర్ మండలంలోని రాంపూర్ సీతారామ ఆలయంలో ఈనెల 27న జరిగే కల్యాణోత్సవం వేడుక పత్రికలు మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డికి అందించారు. కల్యాణోత్సవానికి రావాలని ఆవన పత్రాన్ని ఆయన ఇంటి వద్ద పీఏ శ్రీనివాస్ కు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రవీణ్ గ్రామ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.



## భూగర్భ జలాలను పొదుపుగా వాడాలి

**నిర్మల్, మార్చి 24 (ప్రభాత సమాచారం)**
జలం జీవకోటి ఆధారమని ఆ జలాన్ని పొదుపుగా వినియోగించుకోవాలని జిల్లా భూగర్భ జల శాఖ అధికారి ఇన్చార్జ్ డిడి శ్రీనివాస్ బాబు అన్నారు. బండల్ ఖానాపూర్ గ్రామం నందు భూగర్భ జల శాఖ ఆధ్వర్యంలో అవల్ రూరల్ లైవిలిహుడ్ ఎంపవర్ మెంట్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు.

# 3 నెలల తర్వాత విద్యార్థిని మృతదేహానికి రీపోస్టుమార్టం

### హాస్టల్ సిబ్బంది నిర్లక్ష్యంతోనే కూతురు మృతి చెందిందని తల్లిదండ్రుల ఆరోపణ

**ఆదిలాబాద్, మార్చి 24 (ప్రభాత సమాచారం)**
హాస్టల్‌లో చదువుతున్న విద్యార్థిని అనారోగ్యంతో మృతి చెందడంతో, సిబ్బంది నిర్లక్ష్య మే కారణమంటూ తల్లిదండ్రులు ఫిర్యాదు చేయడంతో మృతి చెందిన మూడు నెలల తర్వాత రీపోస్టుమార్టం చేసిన ఘటన జిల్లాలు చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తాంసి మండల కేం ద్రానికి చెందిన విద్యార్థిని లిఖిత నిజామాబాద్ జిల్లా పోచంపాడ్‌లోని సాంఘీక సంక్షేమ వసతి గృహంలో 8వ తరగతి చదువుతోంది. ఐతే విద్యార్థిని గత డిసెంబర్‌లో అనారోగ్యంతో వసతి గృహంలో అస్వస్థతకు గురికాగా, అక్కడి సిబ్బంది తల్లిదండ్రులకు సమాచారం అందించి బాలికను ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. బాలిక చికిత్స పొందుతూ డిసెంబర్ 14న మృతి చెందింది. అయితే తమ కూతురు మృతి పట్ల అనుమానం వ్యక్తం చేస్తూ



తల్లిదండ్రులు వసతి గృహ అధికారుల నిర్లక్ష్యం కారణమంటూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కానీ మూడు నెలలుగా కేసు నమోదు చేయకపోవడంతో ఇటీవల మృతురాలి తండ్రి లింగన్న నిజామాబాద్ పోలీసు కమీషనర్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. తమ కూతురుకు సోకిన కామెర్ల వ్యాధిని ముందస్తుగా గుర్తించకుం డా వసతి గృహ సిబ్బంది నిర్లక్ష్యం చేశారని తండ్రి ఆరోపించారు. తమ కూతురు మృతికి కారణమైన వారివై కఠిన చర్యలు తీసుకోవాల ని డిమాండ్ చేశారు. ఈ మేరకు కుటుంబీకుల అనుమతితో మృతదేహానికి రీపోస్టుమార్టం చేయాలని సీపీ ఆదేశించారు. దీంతో మంగళవారం బాలికను ఖననం చేసిన ప్రాంతంలో జేసీబీ తో మట్టిని తొలగించి బాలిక మృతదేహానికి వెలికి తీసి, తల్లిదండ్రులు, అధికారుల సమక్షంలో వైద్యులు రీపోస్టుమార్టం చేశారు. ఈ ప్రకియలో తాంసి తహసీల్దార్ లక్ష్మి, ముప్కాల్ ఎస్.ఐ సుహాసిని, వైద్యులు అంకిత్ రావు, అరవింద్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఇప్పటికీ మహిళలపై వేధింపులు ఆగడం లేదు

## మున్సిపల్ చైర్ పర్సన్ అనూష

**ఆదిలాబాద్, మార్చి 24 (ప్రభాత సమాచారం)**
ప్రస్తుత సమాజంలో మహిళలు అన్ని రంగా ల్లో ముందంజలో ఉన్నప్పటికీ కొన్ని పని ప్రదేశాల్లో నేటికి మహిళలు వివక్ష, వేదింపులకు గురవుతున్నారని మున్సిపల్ చైర్పర్సన్ బం దారి అనూష అన్నారు. యాక్షన్ ఎయిడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం రిమ్స్ ఆడిటోరియంలో మహిళలపై వివక్ష, వేదింపులపై నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వచ్ఛందం సంస్థ ప్రోగ్రాం అధికారిణి వందన పాల్ మహిళలపై జరుగుతున్న వేదింపు, వివక్షపై అవగాహన కల్పించారు. వాటి నిరోధానికి రూపొందించ పోష్, తదితర చట్టాలను వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో మహిళలు అన్ని రంగాల్లోరాణిస్తున్నప్పటికీ పని ప్రదేశాల్లో వారు వేదింపులు, వివక్షను ఎదుర్కొవడం విచారకరమన్నారు. మహిళలు, యువతులు ధైర్యంగా, నిజాయితీగా ఉంటే ఎక్కడా




తలదించుకునే అవసరం ఉండదన్నారు. కొన్ని ప్రాంతాల్లో తమకు జరుగుతున్న అన్యాయాలపై ఎదిరించేందుకు కొందరు వెనుకావడటం వల్ల నేటికి మహిళలపై వేదింపులు కొనసాగుతున్నాయన్నారు. ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తెచ్చినా మహిళలు అవగాహన లేనంత వరకు న్యాయం జరగదన్నారు. ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన పెంచుకొని రక్షణ పొందాలని సూచించారు. ఈ సదస్సులో రిమ్స్ డైరక్టర్ జైసింగ్ రాథోడ్, వైద్యులు బండారి నరేందర్, దీపక్ పుష్కర్, తానాజి జాడే, మెడికోలు, మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# 'భరోసా' అందింది.. రైతుల ఖాతాల్లోకి జమైన సొమ్ము

**(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)**
అన్నదాతలకు రైతు భరోసా పెట్టుబడి సాయం అందింది. యాసంగి పెట్టుబడి సాయంగా మొదటి ఎకరానికి రూ. 6 వేల చొప్పున ప్రభు త్వం రైతుల ఖాతాల్లో నగదు జమ చేసింది. అదనులో సాయం అందడంతో రైతులు సంబరపడపోతున్నారు. యా సంగి సీజన్‌కు గాను పెట్టుబడి సాయం అందించే ప్రక్రియను ఆదివారం నర్మెట్టలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించగా సోమవారం సాయంత్రం నుంచి రైతుల ఖాతాల్లో నగదు జమ అవుతోంది. రైతుభరోసా కింద ఏడాదికి ఎకరానికి రూ. 12 వేలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించగా, ప్రస్తుతం యాసంగి సీజన్ కోసం రైతులందరికీ ఎకరానికి రూ.6 వేల చొప్పున అందిస్తున్నారు. నగదు బ్యాంకు ఖాతాలో జమ చేసినట్టు, ఆ సొమ్మును వ్యవసాయ అవసరాలకు ఉపయోగించుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి పేరిట రైతులకు మెసేజ్‌లు వస్తున్నాయి. జిల్లాలో మంగళవారం సాయం త్రం వరకు 1,52,001 మంది రైతుల ఖాతాల్లో మొదటి వి డతగా రూ. 78 కోట్లు జమ అయ్యాయని జిల్లా వ్యవసా య అధికారి సురేఖ తెలిపారు. రైతులందరికీ ఒక్కో ఎకరా నికి రూ. 6 వేల చొప్పున మొదటి విడతగా జమ అవుతు న్నాయని 45 రోజుల్లో మరో రెండు విడతల్లో పూర్తి నగదు అందుతుందని పేర్కొన్నారు. ఖాతా నంబర్ల తేడాలు, ఆధా ర్ లింక్ తదితర సాంకేతిక సమస్యలు వస్తే వెంటనే పరి ష్కరించి వారికి సైతం నగదు జమ చేయనున్నారు. కొత్త గా పట్టాదారు పాసుపుస్తకం పొందిన రైతులకు సైతం పె ట్టుబడి సాయం అందిచేందుకు వారి నుంచి దరఖాస్తుల స్వీకరణ కొనసాగుతోంది. కొత్త రైతుల వివరాలు ఆన్‌లైన్ చేసిన వెంటనే రైతుభరోసా నిధులు జమ అయ్యేలా ఏర్పాట్లు చేస్తున్నారు.

**కష్టకాలంలో అందిన సాయం..**
అతివృష్టి, ప్రతికూల పరిస్థితులతో ఖరీఫ్ సీజన్ నష్టాలు మిగల్చగా కోటి ఆశలతో రైతులు యాసంగి పనులు ప్రా రంభించారు. వరి, పత్తి పంటల్లో సరైన దిగుబడులు రాక పోవడంతో యాసంగికి పెట్టుబడుల కోసం చేతిలో చిల్లిగవ్వ లేని పరిస్థితి ఉంది. ఇలాంటి తరుణంలో రైతు భరోసా డబ్బులు చేతికి అందడం సంతోషంగా ఉందని రై తులంటున్నారు. సర్కారు ఇచ్చే పైసలు ఎరువులు, పురుగు మందుల కొనుగోలు, కూలీల ఖర్చులకు అవసరం అవుతా యని అంటున్నారు. కష్టకాలంలో డబ్బులు రావడంతో పె ట్టుబడి తిప్పలు తప్పాయని అంటున్నారు. మరో రెండు విడతల్లో వచ్చే డబ్బులు అదనకు ఆసరా అవుతాయని రైతులు పేర్కొన్నారు.

**నగదు జమకు కొత్త విధానం...**
ఈ సారి రైతుభరోసాను ప్రభుత్వం కొత్త విధానాన్ని అ మలు చేస్తోంది. చిన్నా, పెద్ద రైతులకు ఒకే సారి పెట్టుబ డి సాయం అందిస్తున్నారు. గతంలో ఒక ఎకరం భూమి ఉ న్న రైతులతో ప్రారంభించి విడతల వారిగా రెండు, మూ డు ఎకరాలకు పైగా జమ చేసేవారు. ఐదారు విడతల్లో సా యం అందించడాన్ని పూర్తిచేసేవారు. దీంతో సాయం అం దడంలో ఆలస్యం కూడా అయ్యేది. వీటిని అధి గమించేం దుకు ప్రభుత్వం కొత్త విధానాన్ని అవలంబిస్తోంది. ఎన్ని ఎకరాలున్నా సరే.. ప్రతి రైతుకు తొలి ఎకరానికి రూ.6వేల చొప్పున జమ చేస్తున్నారు.మిగతా 45 రోజుల్లో మరో రెండు విడతల్లో మొత్తం సొమ్ము జమచేస్తారు. మరో ఇరవై రోజుల్లో రెండో విడత, 45 రోజుల్లో మూడో విడత నిధులు విడుదల చేస్తారు.

**కొత్తవారికి దరఖాస్తుకు అవకాశం...**
ఓ వైపు రైతు భరోసా సాయం రైతులకు అందిస్తూనే, కొత్త రైతుల నుంచి దరఖాస్తుల స్వీకరణ కొనసాగిస్తున్నా రు. దరఖాస్తుల స్వీకరణ గడువు బుధవారంతో ముగిసిపోనుంది. 2026 ఫిబ్రవరి 28లోగా కొత్తగా పాసుపుస్తకం పొందిన వారు, ఇప్పటి వరకు రైతుభరోసా రాని అర్హులైన రైతులు, బ్యాంకు వివరాలు నమోదు చేయనివారి నుంచి దరఖాస్తులు తీసుకుంటున్నారు.



## క్షయ నివారణలో ఆదిలాబాద్ జిల్లాకు రాష్ట్రస్థాయి అవార్డు

**ఆదిలాబాద్, మార్చి 24 (ప్రభాత సమాచారం)**
క్షయ నివారణలో ఆదిలాబాద్ జిల్లాకు రాష్ట్రస్థాయి అవార్డు లభించింది. మంగళవారం హైదరాబాద్ లో జరిగిన కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్, డైరెక్టర్ హెల్త్ డాక్టర్ రవీందర్ నాయక్, రీజనల్ డైరెక్టర్ అనురాధ చేతుల మీదుగా అవార్డును స్వీకరించారు. ఈ అవార్డు రావడానికి కిందిస్థాయి సిబ్బంది కృషి ఉందని డి. ఎం. హెచ్. వో. తెలిపారు. టీబీ నివారణలో జిల్లా సాధించిన ప్రగతికి ఈ గుర్తింపు లభించింది.

## రూ.176.20 కోట్లతో గిరిజన సహకార సంస్థ వార్షిక ప్రణాళిక

**ఉట్నూర్, మార్చి 24 (ప్రభాత సమాచారం)**
ఉట్నూర్ డివిజన్ పరిధిలోని గిరిజన సహకార సంస్థ (జీసీసీ) 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను రూ. 176.20 కోట్ల తో వార్షిక ప్రణాళిక ప్రతిపాదనలు ఖరారు చేసినట్లు జీసీసీ ఉట్నూర్ డివిజనల్ మేనేజర్ గుడిమళ్ల సందీప్ కుమార్ తెలిపారు. ఆమోదం కోసం జీసీసీ మేనేజింగ్ డైరెక్టర్‌కి ప్రతిపాదనలు పంపనున్నట్లు వెల్లడించారు. మంగళవారం ఉట్నూర్ డివిజన్ కార్యాలయంలో డివిజన్ లోని మేనేజర్లు, అకౌంటెంట్లు, సిబ్బంది తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీనియర్ మేనేజర్లు సంతోష్ కుమార్, తారాచంద్, శ్రీనివా స్, రమేష్, మనోహర్, లక్ష్మణ్, సిబ్బంది లింబారావు, సత్యనారాయణ, సంతోష్ పాల్గొన్నారు.

## పార్టీకి విధేయతగా ఉన్న వారికి పదవులు

**నిర్మల్, మార్చి 24 (ప్రభాత సమాచారం)**
కాంగ్రెస్ పార్టీకి విధేయతగా ఉంటూ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లో తీసుకెళ్లిన ప్రతి ఒక్కరికి డీసీసీలో అవకాశాలు లభించిందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ హరిరావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అర్జుమత్ అలీ అన్నారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ కమిటీలో పదవులు పొందిన ప్రధాన కార్యదర్శి జునైద్ మెమన్ ఉపాధ్యక్షులు అతీక్ అహ్మద్, జిల్లా అధికార ప్రతినిధి కొట్టె శేఖర్, తదితరులు సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ నిర్మల్ భీమ్ రెడ్డి భైన్సా మార్కెట్ చైర్మన్ ఆనంద్ రావు పటేల్ పీసీసీ మైనారిటీ ప్రధాన కారియదర్శి అజర్ హుస్సేన్, పట్టణ అధ్యక్షులు మున్సిపల్ కౌన్సిలర్ నాందేడప్పు చిన్ను ఉన్నారు.





## వేసవికాలం ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు

# కలగకుండా చర్యలు తీసుకోవాలి



### జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

**నిర్మల్, మార్చి 24 (ప్రభాత సమాచారం)**
వేసవికాలంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అధికారులను ఆదేశించారు. వేసవికాల ప్రణాళికపై సంబంధిత అధికారులతో మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో, అదనపు కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే జిల్లాలో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని, తీవ్రమైన ఎండల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండేలా అధికారులు విస్తృత అవగాహన కల్పించాలని వివరించారు. వడదెబ్బన బారినపడిన ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆరోగ్య ఉపకేంద్రాలలోనే మెరుగైన చికిత్స అందించాలని అన్నారు. ప్రజల దాహార్తిని తీర్చేలా, గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో బస్టాండ్లు, ప్రధాన కూడళ్ళు, జన సంచారం అధికంగా ఉన్న ప్రదేశాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రజలకు విరివిగా ఓఆర్ఎస్ పొట్లాలు పంపిణీ చేస్తూ ఉండాలన్నారు. పారిశుద్ధ్య కార్మికులు, ఉపాధి హామీ కూలీలు అధిక ఉష్ణోగ్రత సమయంలో జాగ్రత్తవగా ఉండాలని పేర్కొన్నారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో సిబ్బంది అందుబాటులో ఉంటూ, వడదెబ్బ సమస్యలతో ఆసుపత్రులకు వచ్చే జనాలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని చెప్పారు. జిల్లాలో ఎక్కడా కూడా ప్రజలకు త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా తగు ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అవసరమైనచోట బోరు బావులకు మరమ్మత్తులు తక్షణమే చేపట్టాలన్నారు. ఎక్కడైనా నీటి ఇబ్బందులు ఏర్పడితే, సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి, సమస్యలు తీర్చాలన్నారు. వేసవిలో అగ్నిప్రమాదాలు ఎక్కువ సంభవించేందుకు ఆస్కారం ఉన్నందున అగ్నిమాపక శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ముఫ్త్ బిజిలి యోజన ద్వారా సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు

### మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, మార్చి 24 (ప్రభాత సమాచారం)**
ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకం ద్వారా దేశవ్యాప్తంగా 1 కోటి కుటుంబాలకు లబ్ధి చేకూర్చే విద్యుత్ బిల్లులను తగ్గించడమే లక్ష్యంగా సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన ప్రచార వాహనాన్ని రెడ్ కో ఆదిలాబాద్ డి.ఎం. ఎల్. శ్రీనివాస్, టి జి ఎన్ పి డి సి ఎల్ ఎస్.ఈ. రాజన్న ఇతర అధికారులతో కలిసి ప్రారంభించి కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముఫ్త్ బిజిలి యోజన పథకం ద్వారా గృహ విద్యుత్ వినియోగదారులు తమ ఇంట్లో రూఫ్ టాప్ పై సోలార్ ప్లాంట్ ను ఏర్పాటు చేసుకుని ప్రతి నెల 360 యూనిట్ల వరకు విద్యుత్ పొందవచ్చని తెలిపారు. దేశవ్యాప్తంగా 1 కోటి కుటుంబాలకు లబ్ధి చేకూర్చడమే లక్ష్యంగా పథకం అమలు చేయడం జరుగుతుందని, 1 కిలో వాట్ కు 30 వేల రూపాయలు, 2 కిలోవాట్లకు 60 వేల రూపాయల రాయితీ కాగా 18 వేల రూపాయల వరకు ప్రతి కిలోవాట్ కు, జి.హెచ్.ఎస్./ఆర్.డబ్ల్యూ.ఎ. (సాధారణ సౌకర్యాలు, ఈ.వి. చార్జింగ్) కోసం 500 కిలోవాట్ల వరకు రాయితీ అందుబాటులో ఉంటుందని, 3 కిలోవాట్లు అంతకంటే ఎక్కువ విద్యుత్తుకు 78 వేల రూపాయలు కాగా రాయితీ మొత్తం నేరుగా వినియోగదారుల బ్యాంకు ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. సోలార్ ద్వారా నెలవారి వినియోగం, విద్యుత్ బిల్లులు, కాలుష్యం తగ్గించుకోవచ్చని, మిగులు విద్యుత్ ను గ్రిడ్ కు సరఫరా చేస్తే నెట్ మీటరింగ్ ద్వారా డిస్కం నుంచి అదనపు ఆదాయాన్ని పొందవచ్చని తెలిపారు. గృహ విద్యుత్ కనెక్షన్ ఉన్న వినియోగదారులు, సోలార్ కు అనుకూలమైన సొంత రూఫ్ టాప్ కలిగి గతంలో సోలార్ రాయితీ పొంది



ఉండకూడదని తెలిపారు. జాతీయ పోర్టల్ ద్వారాలో, అధికృత వెండర్ల ఎంపిక, దరఖాస్తు ట్రాకింగ్ చేసుకోవచ్చని, 3 కిలోవాట్ల వరకు సోలార్ వ్యవస్థకు షూరిటీ అవసరంలేని వడ్డీ రుణ సదుపాయం కల్పించబడుతుందని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని అర్హత గల అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆపరేషన్ డి.ఈ. మంచిర్యాల డి.మల్లేశం, ఎడిఈ కమర్షియల్ జి. మోహన్ రెడ్డి, ఎడిఈ మంచిర్యాల రూరల్ రాజశేఖర్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## రాజీ మార్గమే రాజమార్గం

**ఈ నెల 28 వరకు జాతీయ లోక్ అదాలత్**

**కక్షిదారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నితిక పంత్**

**ఆసిఫాబాద్, మార్చి 24 (ప్రభాత సమాచారం)**
జిల్లా ప్రజలు న్యాయ సంబంధిత సమస్యలను త్వరితగతిన పరిష్కరించుకునేందుకు నిర్వహిస్తున్న జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ నితిక పంత్ సూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఈ నెల 28 వరకు జరుగనున్న జాతీయ లోక్ అదాలత్‌లో కక్షిదారులు పాల్గొని తమ కేసులను సులభంగా పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ట్రాఫిక్ చలానాలు, చిన్నపాటి క్రిమినల్ కేసులు, సివిల్ వివాదాలు వంటి అనేక కేసులను లోక్ అదాలత్ ద్వారా తక్కువ ఖర్చుతో, తక్కువ సమయంలో పరిష్కరించుకోవచ్చన్నారు. కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను ఇరు పక్షాల అంగీకారంతో శాంతియుతంగా పరిష్కరించే మంచి అవకాశం లోక్ అదాలత్ అని పేర్కొంటూ, ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

## ఈనెల 26న పశువుల

# వార సంత వేలం

**వాంకిడి, మార్చి 24 (ప్రభాత సమాచారం)**
మండలంలోని సోనాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం ఉదయం 11 గంటలకు పశువుల వారసంత వేలం నిర్వహించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి విద్య శ్రీ ఒక ప్రకటనలో తెలిపారు. వేలంలో పాల్గొనేవారు ఎలాంటి ఇంటి బకాయిలు ఉండకూడదన్నారు. సోనాపూర్ గ్రామ పంచాయతీ ఏజెన్సీకి చెందిన నేపథ్యంలో వేలంలో కేవలం గిరిజనులు మాత్రమే పాల్గొనాలని పేర్కొన్నారు. వేల అనంతరం కాంట్రాక్టు పొందిన వారు వేలం మొత్తంలో సగం రుసుము చెల్లించాలని, మిగిలినవి వాయిదాల రూపంలో చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఆసక్తి కలిగిన వారు పంచాయతీ కార్యాలయంలో డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనవచ్చని తెలిపారు.

## జాతీయ రహదారుల విస్తరణలో

# భూసేకరణ త్వరగా పరిష్కరించాలి

### మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, మార్చి 24 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో జాతీయ రహదారుల విస్తరణలో భాగంగా చేపట్టిన భూసేకరణకు సంబంధించి దరఖాస్తుల పరిష్కారం పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని రాజస్వ మండల అధికారి కార్యాలయాన్ని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రావు తో కలిసి సందర్శించి దరఖాస్తుల పరిష్కారం వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అభివృద్ధిలో భాగంగా భారత జాతీయ రహదారుల సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలో చేపట్టిన 63, 163



జి రహదారుల ఏర్పాటులో భాగంగా జిల్లాలోని ప్రాంతాలకు సంబంధించిన దరఖాస్తుల పరిష్కార చర్యలను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ పైనుంచి పడి వ్యక్తి మృతి

**సోన్, మార్చి 24 (ప్రభాత సమాచారం)**
సోన్ మండలం పాక్ పట్ల గ్రామంలో మంగళవారం కట్టెలు కొట్టడానికి వెళ్లిన ఒల్లెపు మహేష్ అనే వ్యక్తి ట్రాక్టర్ పై నుంచి కింద పడి మృతి చెందాడు. ట్రాక్టర్ ముందు భాగంలో కూర్చున్న మహేష్ కు ఫిట్స్ రావడంతో అతను కింద పడిపోయాడు. తలకు, నడుము భాగంలో గాయాలైన అతన్ని జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై గోపి తెలిపారు.





# హిట్ కాంబో రిపీట్

కింగ్ ఆఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ శ్రీ విష్ణు గతేడాది 'సింగిల్'తో ప్రేక్షకుల ముందుకు వచ్చి పెద్దగా మెప్పించలేక పోయాడు. తర్వాత హిలేరియస్ జాయ్‌రైడ్ 'విష్ణు విన్యాసం'తో అలరించాడు. యదునాథ్ మారుతీ రావు దర్శకత్వంలో, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర సినిమాస్ బ్యానర్‌పై సుమంత్ నాయుడు జి నిర్మించిన ఈ చిత్రంలో నయన సారిక హీరోయిన్‌గా నటించింది. రిలీజ్‌కు ఈ మూవీపై మంచి బజ్ క్రియేట్ కాగా.. కచ్చితంగా హిట్ సొంతం చేసుకుంటుంది అని భావించారు అంతా. ఇక పాజిటివ్ ఎక్స్‌పెక్టేషన్స్ మధ్య ఫిబ్రవరి 27న రిలీజైన ఈ సినిమా కూడా శ్రీ విష్ణుకి అంతగా కలిసి రాలేదు. ఇలా వరుస పరాజయాలు చవిచూస్తున్న విష్ణు ఇప్పుడు తన నెక్స్ట్ ప్రాజెక్టుపై ఆశలు పెట్టుకున్నాడు. ఈ క్రమంలోనే రామ్ అబ్బరాజుతో ఓ సినిమా చేస్తున్నాడు. ఇప్పటికే వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన 'సామజవరగమన' కామెడీ ఎంటర్‌టైనర్‌గా వచ్చి బాక్సాఫీస్ వద్ద ఘనవిజయం సాధించింది. ఇప్పుడు మరోసారి వీరి కాంబినేషన్‌లోనే సినిమా రాబోతుందంటే హై ఎక్స్‌పెక్టేషన్స్ నెలకొన్నాయి. ఇదిలా ఉంటే తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఓ ఇంట్రెస్టింగ్ అప్డేట్ వచ్చింది. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై రాబోతున్న ఈ చిత్రం షూటింగ్ తాజాగా స్టార్ట్ అయింది. ఇది ఫుల్ ఫన్ ఎంటర్‌టైన్మెంట్‌గా తెరకెక్కబోతున్నట్లు తెలుస్తుండగా.. ప్రజెంట్ ఇందుకు సంబంధించిన పోస్టులు వైరల్ అవుతున్నాయి.



# మాస్ అవతార్‌లో అడివి శేష్..

బ్యాక్ టు బ్యాక్ పాన్ ఇండియా బ్లాక్‌బస్టర్లతో అలరిస్తున్న అడివి శేష్ ఇప్పుడు కొత్త అవతార్‌లో డెకాయిట్'తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఇందులో శేష్ తొలిసారిగా మాస్, రగ్గడ్ పాత్రలో కనిపించనున్నారు. మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ మూవీలో అనురాగ్ కశ్యప్ కీలక పాత్ర పోషిస్తున్నారు. షానియల్ డియో ఈ సినిమాతో దర్శకుడిగా అరంగేట్రం చేస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా ప్రమోషన్స్ ఫుల్ స్వింగ్‌లో కొనసాగుతున్నాయి. పోస్టర్లు, గ్లింప్స్, టీజర్, అలాగే మొదటి సాంగ్ 'రుబారు'.. అన్నీ ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన పొందుతూ సినిమాపై భారీ అంచనాలు నెలకొల్పాయి.తాజాగా మేకర్స్ సెకండ్ సింగిల్ అప్డేట్ ఇచ్చారు. డెకాయిట్ సెకండ్ సింగిల్ 'చిచ్చుబుడ్డి' మార్చి 28న రిలీజ్ కానుంది. ఇది అదిరిపోయే డాన్సింగ్ నెంబరు. ఈ పాట కోసం చార్ట్ బస్టర్ ట్యూన్ కంపోజ్ చేశారు. ఈ సాంగ్లో అడివి శేష్ డాన్సింగ్ మూమెంట్స్ స్పెషల్ ఎట్రాక్షన్‌గా ఉండబోతుందని తెలిపారు. ఈ మూవీని ట్రూ బైలింగ్వల్ ప్రాజెక్ట్‌గా తెలుగు, హిందీ భాషల్లో ఒకేసారి రూపొందిస్తున్నారు. భారీ అంచనాల మధ్య ఈ చిత్రం ఏప్రిల్ 10న విడుదలకు కానుంది.





# ధురంధర్ డైరెక్టర్‌తో అల్లు కాంబో సెట్..!

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. 'పుష్ప' ఫ్రాంచైజీతో పాన్ ఇండియా స్టార్‌డమ్‌కి చేరుకున్న బన్నీ ఇప్పుడు తన కెరీర్‌ను మరొక స్థాయికి తీసుకెళ్ళే ప్లాన్‌లో ఉన్నాడు. ప్రస్తుతం స్టార్ డైరెక్టర్ ఆదిత్య ధర్ తో కలిసి రాబోయే ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమా గ్లోబల్ లెవెల్‌లో ఉండేలా ప్లాన్ చేస్తున్నారట. ఇక అదే సమయంలో బాలీవుడ్‌లో హిట్ సెన్సేషన్ 'ధురంధర్ 2' బాక్సాఫీస్‌లో కొత్త రికార్డులు సృష్టిస్తోంది. రణ్ వీర్ సింగ్ హీరోగా, ఆదిత్య ధర్ దర్శకత్వంలో రూపొందిన ఈ యాక్షన్-స్పై థ్రిల్లర్ దేశభక్తి భావనను స్టైలిష్‌గా చూపిస్తూ నాలుగు రోజుల్లోనే భారీ వసూలు చేసింది. ప్రపంచవ్యాప్తంగా ఈ నాలుగు రోజుల్లో సుమారు రూ.750 కోట్ల గ్రాస్ కలెక్షన్స్ సాధించడం విశేషం. రిలీజ్‌కు ముందే పెయిడ్ ప్రివ్యూల ద్వారా రూ.43 కోట్లు వసూలు చేసిన సినిమా, తరువాత రోజురోజుకు వసూలు పెంచుకుంటూ వెళ్లింది. ప్రత్యేకంగా ఆదివారం ఒక్కరోజే దేశవ్యాప్తంగా రూ.115 కోట్ల వసూలు చేయడం ట్రేడ్ వర్గాలను ఆశ్చర్యానికి గురిచేసింది. 'ధురంధర్ 2' పారాన్ ఓపెనింగ్ వీకెండ్ రికార్డ్ రూ.287 కోట్లను సులభంగా అధిగమించింది. ఓవర్సీస్‌లో కూడా రూ.180 కోట్ల వసూలుతో గ్లోబల్ స్థాయిలో సంచలనం సృష్టిస్తోంది. ఈ సక్సెస్ చూసిన అల్లు అర్జున్, సోషల్ మీడియాలో తన అభిప్రాయాన్ని షేర్ చేసారు: "Patriotism with Swag... ప్రతి భారతీయుడు గర్వపడే సినిమా." ఆయన ఈ కామెంట్స్‌తో ఆదిత్య ధర్ కృతజ్ఞతను తెలియజేశారు. రణ్ వీర్ సింగ్ పెర్ఫార్మెన్స్‌ను ప్రశంసించారు. "ఇండియన్ సినిమాకు ఇలాంటి దర్శకుడు ఉండటం గర్వకారణం" అని అన్నారు. ఈ ట్వీట్‌తోనే అల్లు అర్జున్ - ఆదిత్య ధర్ కాంబినేషన్‌పై పుకార్లు బలపడ్డాయి. గతంలో అశ్వద్ధామ్ కోసం కూడా ఇద్దరి మధ్య చర్చలు జరగగా, అధికారిక ప్రకటన రాలేదు. బన్నీ రెస్పాన్స్ చూసి ప్రాజెక్ట్ నిజమయ్యే అవకాశం ఉందనే టాక్ వినిపిస్తోంది.ఇప్పటికే, ఈ సినిమా సింగిల్ హీరోగా వస్తుందా లేక మల్టీ-స్టారర్‌గా వస్తుందా అనే ఆసక్తి తీవ్రంగా ఉంది. రూమర్స్ ప్రకారం, జూనియర్ ఎన్టీఆర్ కూడా కీలక పాత్రలో కనిపించే అవకాశం ఉంది. ఇది నిజమైతే, పాన్ ఇండియా -పాన్ వరల్డ్ స్థాయిలో భారీ సెన్సేషన్ అయ్యే అవకాశముంది.అదేవిధంగా, ఆదిత్య ధర్ రామ్ చరణ్‌తో కూడా మరో ప్రాజెక్ట్ ప్లాన్ చేస్తున్నాడనే వార్తలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. ఇలా 'ధురంధర్ 2'సక్సెస్‌తో, ఆదిత్య ధర్ రేంజ్ పెరగడం, స్టార్ హీరోలు ఆయనతో పని చేయాలనే ఆసక్తి చూపించడం స్పష్టంగా కనిపిస్తోంది.ఇక ఈ అల్లు అర్జున్ - ఆదిత్య ధర్ కాంబినేషన్ నిజంగా వర్కౌట్ అవుతుందా, సింగిల్ హీరో మూవీగా వస్తుందా లేదా మల్టీ-స్టారర్‌గా సర్‌ప్రైజ్ ఇస్తుందా అన్నది అధికారిక ప్రకటన వరకు వేచి చూడాల్సి ఉంది.

# మహానటికి క్రేజీ ఆఫర్

నేషనల్ అవార్డు విన్నర్, 'మహానటి' కీర్తి సురేష్ ప్రస్తుతం తన కెరీర్‌లో గోల్డెన్ పీరియడ్‌ను ఎంజాయ్ చేస్తున్నారు. టాలీవుడ్‌లో వరుస హిట్లు కొడుతూనే, బాలీవుడ్‌లో కూడా 'రఫ్తార్' వంటి క్రేజీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. తాజాగా ఈ అమ్మడు ఖాతాలో మరో భారీ తెలుగు సినిమా వచ్చి చేరినట్లు సోషల్ మీడియాలో వార్తలు హల్చల్ చేస్తున్నాయి. ఇటీవల 'శంకర్ వరప్రసాద్' చిత్రంతో బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్ క్రియేట్ చేసిన దర్శకుడు అనిల్ రావిపూడి, ఇప్పుడు ఒక భారీ మల్టీస్టారర్ కథను సిద్ధం చేశారు. ఇక ఇందులో విక్టరీ వెంకటేష్ నందమూరి కళ్యాణ్ రామ్ వంటి ఇద్దరు స్టార్ హీరోలు కలిసి నటిస్తుండగా.. కీర్తి సురేష్ హీరోయిన్‌గా అవకాశం దక్కించుకున్నట్లు సమాచారం.అనిల్ రావిపూడి సినిమాల్లో హీరోయిన్ల పాత్రలు చాలా ఎనర్జిటిక్‌గా ఉంటాయి, కాబట్టి కీర్తి ఈ సినిమాలో కొత్త మేనరిజమ్స్‌తో అలరించడం ఖాయమని తెలుస్తోంది. ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థలు షైన్ స్క్రీన్స్ సురేష్ ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఇక ఈ సినిమాను వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా విడుదల చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. పండగ సీజన్‌లో వెంకటేష్ ఫ్యామిలీ ఆడియన్స్‌ను, కళ్యాణ్ రామ్ మాస్ ప్రేక్షకులను ఆకట్టుకుంటే బాక్సాఫీస్ దగ్గర రికార్డులు తిరగరాయడం ఖాయం అని చెప్పొచ్చు. త్వరలోనే ఈ సినిమా షూటింగ్,కీర్తి సురేష్ పాత్రకు సంబంధించిన మరిన్ని వివరాలు వెల్లడి కానున్నాయట.



# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పనులపై ప్రత్యేక దృష్టి సారించాలి

## మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ పి.చంద్రయ్య

**మంచిర్యాల, మార్చి 24 (ప్రభాత సమాచారం)** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. మంగళవారం జిల్లాలోని తాండూర్ మండల కేంద్రంలో, కిష్టంపేట గ్రామపంచాయతీ పరిధిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలు భాగంగా కొనసాగుతున్న పారిశుధ్యం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. గ్రామంలోని అంతర్గత రహదారులు, మురుగు కాలువ వ్యవస్థను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, ఓవర్ హెడ్ ట్యాంకులను ప్రతి 10 రోజులకు ఒకసారి శుభ్రపరచాలని, మిషన్ భగీరథ ద్వారా శుద్ధమైన త్రాగునీటిని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు పథకాల అమలు తీరును పరిశీలించి లబ్ధిదారులు నిబంధనల ప్రకారం ఇండ్లు త్వరగా నిర్మించుకునేలా అధికారులు పర్యవేక్షించాలని, ఇసుక కొరత లేకుండా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామంలోని నర్సరీని సందర్శించి వేసవిలో మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని, సకాలంలో నీటిని అందించి మొక్కలను పరిరక్షించాలని తెలిపారు. వీధి దీపాలు పగలు వెలుగకుండా అధికారులు పర్యవేక్షించాలని, విద్యుత్తును దుర్వినియోగం చేయకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ జ్యోత్స్న, డివిజనల్ పంచాయతీ అధికారి సతీష్ కుమార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్, మండల పంచాయతీ అధికారి అనిల్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు, ప్రజా ప్రతినిధులు, అధికారులుపాల్గొన్నారు.





## ప్రభుత్వ డిగ్రీ కళాశాల

# విద్యార్థుల క్షేత్ర పర్యటన

**కాగజ్‌నగర్, మార్చి 24 (ప్రభాత సమాచారం)** ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు మంగళవారం కాగజ్‌నగర్ సమీపంలోని సేంద్రీయ, సమీకృత వ్యవసాయ యూనిట్‌ను సందర్శించారు. కళాశాలలోని ఎకో క్లబ్, భౌతిక మరియు రసాయన శాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో విద్యార్థులు, అధ్యాపకులు సేంద్రీయ వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించి అక్కడ అమలవుతున్న సాగు పద్ధతులు, పర్యావరణహిత సాంకేతిక విధానాలపై అధ్యయనం చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె. శ్రీదేవి తెలిపారు. ఈ సందర్భంగా జల్ జీవిక సెంటర్ ఫర్ ఆక్వాటిక్ లైవ్లీహుడ్ ఆర్గనైజేషన్ డైరెక్టర్ పద్మాకర్ సేంద్రీయ వ్యవసాయ విధానాల గురించి విద్యార్థులకు వివరించారు. బీడు భూములను సైతం సాగులోకి తీసుకువచ్చి ఎలాంటి రసాయనిక ఎరువులు వినియోగించకుండా పర్యావరణహిత సాగు పద్ధతుల ద్వారా మంచి దిగుబడులు సాధించవచ్చని ఆయన తెలిపారు. సేంద్రియ వ్యవసాయం, సమీకృత వ్యవసాయ పద్ధతులు, సుస్థిర వ్యవసాయం వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి మాట్లాడుతూ రసాయనిక ఎరువుల అధిక వినియోగం వల్ల భూసారం తగ్గి పంటల ఉత్పత్తి తగ్గే ప్రమాదం ఉందని పేర్కొన్నారు.

# పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో పోటీ పరీక్షలు

**నిర్మల్, మార్చి 24 (ప్రభాత సమాచారం)** విద్యార్థుల్లో నైపుణ్యతను వెలికి తీసేందుకు పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో రాత పరీక్షలు నిర్వహిస్తున్నట్టు జిల్లా పోస్టల్ శాఖ అధికారి గుంపు స్వామి అన్నారు. సోమవారం జిల్లాలోని పలు పాఠశాలలో విద్యార్థులకు పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో పోటీ పరీక్షలు నిర్వహించారు. సుమారు 52 మంది విద్యార్థులు ఈ పరీక్షకు హాజరయ్యారు. ఉదయం 11 గంటల నుంచి 1గంట వరకు పరీక్షల నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ఆదిలాబాద్ తపాలా పర్యవేక్షకుడు బోరెడ్డి గుంప స్వామి, జాదవ్ కిరణ్,ఆదిలాబాద్ ఐపీ రాజు, ఆదిలాబాద్ హెచ్ఓ పీఆర్ఐపీ మహేష్ రెడ్డి, ఆఫీస్ అసిస్టెంట్ రాధికా, సిబ్బంది పాల్గొన్నారు.



# భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలి

## డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గొడిసెల కార్తీక్

**ఆసిఫాబాద్, మార్చి 24 (ప్రభాత సమాచారం)** డివైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో వివేకానంద చౌరస్తా నుండి గాంధీ చౌరస్తా మీదుగా అంబేద్కర్ చౌక్ వరకు గుండి గ్రామం దారి వరకు కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గొడిసెల కార్తీక్ మాట్లాడుతూ... భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్‌ల త్యాగాలు యువతకు ఎల్లప్పుడూ స్ఫూర్తినిస్తాయని అన్నారు. నూతన విద్యా విధానం 2020ను రద్దు చేయాలని, జిల్లాలో గంజాయి డ్రగ్స్‌ను నిర్మూలించాలని, నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని డిమాండ్




చేశారు. జిల్లా కేంద్రంలో గుండి గ్రామం దారిలో భగత్ సింగ్ చౌక్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజ్‌కుమార్, దుర్గం దినకర్, జాదవ్ రాజేందర్, హరి, మధుకర్, వంశీ, కిషోర్, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

# 'మాయలేడి' అరెస్ట్, రిమాండ్

**నార్నూర్, మార్చి 24 (ప్రభాత సమాచారం)** ఉద్యోగాలు ఇప్పిస్తానని అమాయకులకు కుచ్చు టోపీ పెడుతున్న మాయలేడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు నార్నూర్ ఇంచార్జ్ సీఐ మడావి ప్రసాద్ తెలిపారు. మంగళవారం ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. ఆదిలాబాద్ పట్టణంలోని ఖానాపూర్‌కు చెందిన బిరుదుల మౌనిక అనే మహిళ అంగన్వాడీ ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి నార్నూర్ మండలంలోని రాజులగూడ గ్రామానికి చెందిన నిరుద్యోగ యువతీ మోహితే గీతాంజలి వద్ద ఏడాది క్రితం 60,000 రూపాయలు వసూలు చేసింది. సదరు యువతి జాబ్ గురించి అడగగా అప్పుడు ఇప్పుడు అంటూ దాటవేసింది. సంవత్సరం గడిచిన జాబ్ రాకపోవడంతో నిందితురాలిని నిలదీయగా డబ్బులు ఇవ్వనని చెప్పడంతో బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకొని విచారణ జరిపిన ఎస్సై శ్రీసాయి నిండితురాలిని అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించడం జరిగిందన్నారు. కాగా నిందితురాలు మౌనికపై ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసులు నమోదు అయ్యాయని తెలిపారు. ఉద్యోగాలు ఇప్పిస్తానని ఎవరూ డబ్బులు అడిగిన నిరుద్యోగులు నమ్మవద్దని సూచించారు. నిరుద్యోగ యువతీ యువకులు జాగ్రత్తలు పాటించాలని, బాధితులు పోలీసులకు సమాచారం అందించాలన్నారు.

# నీటి సంరక్షణలో మహిళల పాత్ర కీలకం

## భూగర్భ జల శాఖ ఉపసంచాలకులు శ్రీనివాస్ బాబు

**మామడ, మార్చి 24 (ప్రభాత సమాచారం)** మామడ మండలంలోని బండల్ ఖానాపూర్ గ్రామంలో మంగళవారం ప్రపంచ నీటి దినోత్సవాన్ని పురస్కరించుకొని భూగర్భ జల శాఖ ఆధ్వర్యంలో 'అవల్ రూరల్ లైవిలిహుడ్ ఎంపవర్ మెంట్ సొసైటీ' సహకారంతో అవగాహన సదస్సు నిర్వహించారు. 'నీరు, లింగ సమానత్వం' అనే ఇతివృత్తంతో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా భూగర్భ జల శాఖ ఉపసంచాలకులు పి. శ్రీనివాస్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా భూగర్భ జలాలను పొదుపుగా వాడుకోవాలని, భావి తరాల కోసం నీటి సంరక్షణ పద్ధతులను పాటించాలని రైతులకు సూచించారు. ముఖ్యంగా నీటి నిర్వహణలో మహిళల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని, వృధాగా పోయే ప్రతి నీటి బొట్టును భూమిలోకి మళ్లించాలని కోరారు. గ్రామస్థులంతా నీటి పొదుపును ఒక సామాజిక బాధ్యతగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. వ్యవసాయ, పారిశ్రామిక రంగాల్లో నీటిని పొదుపుగా వాడుతూ ఆదర్శంగా నిలుస్తున్న పలువురిని ఈ సందర్భంగా శాఖా పరంగా ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధు, రైతులు పాల్గొన్నారు.





# సౌర విద్యుత్‌తో ఎంతో మేలు

**మంచిర్యాల, మార్చి 24 (ప్రభాత సమాచారం)** సౌర విద్యుత్‌తో ఎంతో మేలు కలుగుతుందని కలెక్టర్ కుమార్ దీపక్ పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ కార్యాలయం ఆవరణలో ప్రధానమంత్రి సూ ర్యఘర్ ముఫ్త్ బిజిలి యోజన ప్రచార వాహనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ పథకం ద్వారా గృహ వి ద్యుత్ వినియోగదారులు తమ ఇళ్ల రూఫ్ టాప్‌పై సోలార్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసుకుని ప్రతి నెల 360 యూనిట్ల వరకు విద్యుత్ పొంద వచ్చన్నారు. దేశ వ్యాప్తంగా కోటి కుటుంబాలకు లబ్ధి చేకూర్చడమే ల క్ష్యంగా పథకం అమలు చేస్తామన్నారు. కిలోవాట్‌కు రూ. 30 వేలు, 2 కిలోవాట్‌లకు రూ. 60 వేలు రాయితీ కాగా రూ. 18 వేల వరకు ప్రతి కిలో వాట్‌కు, జీహెచ్ఎస్, ఆర్‌డబ్ల్యూఏ కోసం 500 కిలోవాట్ల రాయితీ అందుబాటులో ఉంటుందన్నారు. 3 కిలోవాట్లు అంతకంటే ఎక్కువ విద్యుత్‌కు రూ. 78 వేలు రాయితీ కాగా రాయితీ మొత్తం నేరుగా వి నియోగదారుల బ్యాంకు ఖాతాలో జమవుతుందన్నారు. సోలార్ ద్వా రా నెలవారి వినియోగం, విద్యుత్ బిల్లులు, కాలుష్యం తగ్గించుకోవ చ్చని, మిగులు విద్యుత్‌ను గ్రిడ్‌కు సరఫరా చేస్తే నెట్ మీటరింగ్ ద్వా రా డిస్కం నుంచి అదనపు ఆదాయాన్ని పొందచవ్చన్నారు. ప్రజలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వి ద్యుత్ అధికారులు శ్రీనివాస్, రాజన్న, మల్లేశం, మోహన్‌రెడ్డి, రాజ శేఖర్, కలెక్టరేట్ పరిపాలన అధికారి రాజేశ్వర్ పాల్గొన్నారు.

# కల్లూరు నుండి హైదరాబాద్‌కు బస్సు

**ముథోల్, మార్చి 24 (ప్రభాత సమాచారం)** నిర్మల్ డిపో ఆధ్వర్యంలో ఈ నెల 25 వ తేదీ నుండి కుంటాల మండలం కల్లూరు నుండి హైదరాబాద్ కు సూపర్ లగ్జరి బస్సు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ కే పండరి తెలిపారు. ఈ బస్సు ప్రతి రోజు రాత్రి 9.45 ని.లకు కల్లూరు నుండి బయలుదేరి నర్సాపూర్ (జి) నుండి రాత్రి 9:55 దిలవార్ పూర్ నుండి రాత్రి 10.05 ని.లకు నిర్మల్ నుండి రాత్రి 10.45 ని.లకు బయలుదేరి మరుసటి రోజు ఉదయం 03.50 ని.లకు హైదరాబాద్ చేరుకుంటుందని ఆయన తెలిపారు. ఈ బస్సు 4 మండలాల ప్రజలకు అనుకూలంగా ఉంటుందని కుంటాల, లోకేశ్వరం, నర్సాపూర్ (జి), దిలవార్ పూర్ మండల ప్రజలు (ప్రయాణికులు) ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలని డిపోమేనేజర్ తెలిపారు.

# సీసీటీవీ కెమెరాల ఏర్పాటు ఉద్యమంలా కొనసాగాలి

**జిల్లాలో గేమింగ్, గ్యాంబ్లింగ్, గంజాయి, మాదకద్రవ్యాలు పూర్తికా రూపుమాపాలి**
**విపిఓ విధానాన్ని పటిష్టంగా అమలు చేయాలి**
**సిబ్బంది విధులలో నిజాయితీ కలిగి ఉండాలి**
**రోడ్డుభద్రత్త పై రేపటినుండి వారం రోజులపాటు ప్రజాహిత కార్యక్రమాలు**
**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**





**ఆదిలాబాద్, మార్చి 24 (ప్రభాత సమాచారం):** నేరాల నియంత్రణకు, నేర పరిశోధనకు సిసిటివి కెమెరాల పాత్ర కీలకంగా వ్యవహరిస్తుందని ప్రతి గ్రామం నందు ప్రతి పట్టణం నందు సిసిటివి కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రోత్సహించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలిపారు. ఈరోజు ఏ ఆర్ హెడ్ క్వార్టర్స్ పోలీస్ సమావేశ మందిరం నందు జిల్లా పోలీసు అధికారులచే నెలవారి నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా పూర్తిగా అసాంఘిక కార్యకలాపాలను రూపుమాపే దిశగా పోలీసు విధులను చేపట్టాలని తెలిపారు. పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులను సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని తెలిపారు. ప్రతి గ్రామానికి కేటాయించిన వీపిఓ ద్వారా సమాచార వ్యవస్థల పటిష్టం చేసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా గంజాయి, గుడుంబా, మాదకద్రవ్యాలు, గ్యాంబ్లింగ్, గేమింగ్ ఇలాంటివి జరగకుండా పర్యవేక్షించాలి అన్నారు. మార్చి నెల చివరి వారంలో అరైవ్ అలైవ్ లో భాగంగా రోడ్డు భద్రతా పై పలు ప్రజాహిత కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సైబర్ క్రైమ్ బాధితులకు తిరిగి డబ్బులు అందే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రజలలో పోలీసుల పట్ల నమ్మకం పెంచే విధంగా విధుల నిర్వహణ జరగాలని, విధులను నీతి నిజాయితీలను తప్పనిసరి కలిగి ఉండాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ లకు మధ్యవర్తుల ను రాకుండా నేరుగా బాధితులతో ఫిర్యాదులను స్వీకరించారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఆన్ సైట్ ఎఫ్ ఐ ఆర్ లు నమోదు పెరగాలని తెలిపారు. రౌడీ షీట్లను సస్పెక్ట్ షీటర్ లను తరచూ తనిఖీ చేస్తూ వారి కదలికలను గమనిస్తూ ఉండాలన్నారు. రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఎలాంటి పెండెన్సీ లేకుండా చూడాలన్నారు. పోలీస్ స్టేషన్లో వారిగా నెలరోజుల పరిధిలో నమోదైన కేసుల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, ప్రతి ఒక్క కేసు పై విచారణ జరిపారు. కోర్టు డ్యూటీ అధికారుల తో ప్రతి వారం సమీక్షిస్తూ కోర్టుల నందు శిక్షణ కరిగే విధంగా దర్యాప్తు లో నాణ్యత ప్రమాణాలను పాటించాలని తెలిపారు. కోర్టులలో నందు సరైన శిక్షలు పడినప్పుడు ప్రజలలో పోలీసు పట్ల ఉండే నమ్మకం మరింత పెరుగుతుందని సూచించారు. పోలీస్ స్టేషన్ నందు వివిధ రంగాలలో ప్రతిభగల పరిచిన సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేసి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ లు బి సురేందర్ రావు, ఎఎస్పి లు పి మౌనిక, రుత్విక్ సాయి కొట్టే, శిక్షణ ఐపిఎస్ రాహుల్ కాంత్, డీఎస్పీలు పోతారం శ్రీనివాస్, ఎల్ జీవన్ రెడ్డి, కమతం ఇంద్రవర్ధన్, ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.



## ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గానికి సన్మానం

**జన్నారం, మార్చి 24 (ప్రభాత సమాచారం)** గ్రామాల అభివృద్ధికి జర్నలిస్టుల సహకారం అవసరమని బిఆర్ఎస్ సర్పంచుల ఫోరమ్ మండల అధ్యక్షులు పేరం శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలో నూతనంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ కార్యవర్గాన్ని బి ఆర్ ఎస్ సర్పంచుల ఫోరమ్ మండల అధ్యక్షులు పేరం శ్రీనివాస్ ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు పేరం శ్రీనివాస్ మాట్లాడుతూ..సమాజ మార్పులో జర్నలిస్టుల పాత్ర కీలకమని కొనియాడారు.గ్రామాల్లో నెలకొన్న ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో విలేకరులు వారధిలా పనిచేయాలని కోరారు.అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు,పారదర్శకమైన పాలన అందించడంలో ప్రెస్ క్లబ్ సభ్యుల సహకారం ఉండాలని ఆకాంక్షించారు.నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గాజుల లింగన్న గౌడ్,ప్రధాన కార్యదర్శి జాడి వెంకటయ్య,కోశాధికారి చంద్రశేఖర్, మందపల్లి కాంతయ్యలనుసత్కరించారు.ఈ సందర్భంగా సన్మానం అందుకున్న ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గాజుల లింగన్న గౌడ్ మాట్లాడుతూ.వార్తల సేకరణలో నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ,మండల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరమ్ ప్రధాన కార్యదర్శి వాసాల నరేష్, ఉపాధ్యక్షులు జిల్లపెల్లి గోపాల్, సుతారి సుమలత-వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## వార సంతకు వేలం

**వాంకిడి, మార్చి 24 (ప్రభాత సమాచారం)** వాంకిడి మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం సర్పంచ్ చునర్కర్ సతీష్ ఆధ్వర్యంలో వారసంతకు వేలం నిర్వహించారు. వేలం పాటలో ఇద్దరు పాల్గొనగా రూ.9.51 లక్షలకు శంకర్ దక్కించుకున్నాడు. గాతేడాది రూ.8.49 లక్షలు పల్కగా ఈసారి రూ.1 లక్ష 2 వేలు అధికంగా గ్రామ పంచాయతీకి ఆదాయం పెరిగింది. ఈ కార్యక్రమంలో వాంకిడి ఉప సర్పంచ్ దీపక్ ముండే, పంచాయతీ కార్యదర్శి శివకుమార్, బిల్ కలెక్టర్ గోవిందు పాల్గొన్నారు.

# విద్యారంగానికి తగిన నిధులు కేటాయించాలి



**ఆసిఫాబాద్, మార్చి 24 (ప్రభాత సమాచారం)** రాష్ట్ర బడ్జెట్లో పాఠశాల విద్యారంగానికి తగిన నిధులు కేటాయించాలని టీపీటీఎఫ్ నాయకులు మంగళవారం జిల్లా కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ కే. హరితకు మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగానికి కేవలం రూ.26,674 కోట్లు మాత్రమే కేటాయించడం నిరాశాజనకమని తెలిపారు. 1964 కొఠారి కమిషన్ సిఫార్సుల ప్రకారం విద్యకు కనీసం 30 శాతం నిధులు కేటాయించాల్సి ఉండగా ప్రస్తుతం కేవలం 8.22 శాతం మాత్రమే కేటాయించడం వల్ల విద్యాభివృద్ధికి ప్రతికూల ప్రభావం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు తగ్గిపోవడం, మౌలిక సదుపాయాల లోపం కారణంగా తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలలను ఆశ్రయిస్తున్నారని తెలిపారు. తగిన నిధులు లేకుండా నాణ్యమైన విద్య అందించడం కష్టమని పేర్కొన్నారు. 2024 మార్చి నుంచి పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయుల పెన్షన్ ప్రయోజనాల విడుదల, టీచర్ల పెండింగ్ బిల్లులు, పీఆర్సీ ఫిట్మెంట్ ప్రకటన, కాంట్రాక్ట్ టీచర్ల సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని కోరారు. విద్యారంగానికి కనీసం 20 శాతం నిధులు కేటాయించాలని, సీపీఎస్ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

### మన ఇసుక వాహనం యాప్ ద్వారానే

# ఇసుక అనుమతులు ఇవ్వాలి

**భూ భారతి దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలి**
**నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**
**పలు రెవెన్యూ అంశాలపై కలెక్టర్ సమీక్ష**



**నిర్మల్, మార్చి 24 (ప్రభాత సమాచారం)** మన ఇసుక యాప్ ద్వారానే ఇసుక అమ్మకాల అనుమతులు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం రాత్రి, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, మన ఇసుక వాహనం యాప్, భూ భారతి దరఖాస్తుల పరిష్కారం, పౌర సేవల గుర్తింపు పత్రాల జారీ, తదితర రెవెన్యూ సంబంధిత అంశాలపై కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇక ముందు జిల్లాలో మన ఇసుక వాహనం యాప్ ద్వారానే ఇసుక అమ్మక అనుమతులు ఇవ్వాలన్నారు. యాప్ వివరాలపై తహశీల్దార్లకు అవగాహన కల్పించారు. రెవెన్యూ అధికారులంతా ఈ యాప్ పై అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. అన్ లైన్ విధానంలో మాత్రమే ఇసుక అమ్మక కూపన్ లు ఇవ్వాలన్నారు. ఈ విధానం వల్ల ఇసుక విక్రయాల్లో పారదర్శకత పెరుగుతుందని అన్నారు. పెండింగ్లో ఉన్న భూభారతి దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలని తెలిపారు. మండలల వారిగా పెండింగ్ లో ఉన్న దరఖాస్తుల వివరాలు సమీక్షించారు. అన్ని రకాల పౌర సేవల గుర్తింపు పత్రాల జారీ ప్రక్రియలో అధికారులు ఆలస్యం చేయకూడదని చెప్పారు. వెంట వెంటనే సర్టిఫికెట్ లు జారీ చేయాలని వివరించారు. స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియకు సంబంధించి, ఓటర్ ప్రోజెని మ్యాపింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. మండలాలకు సంబంధించి పెండింగ్లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీవో రత్నకల్యాణి, ఏడి మైన్స్ హరి ప్రసాద్, భూగర్భ జలాల శాఖ సంచాలకులు శ్రీనివాస బాబు, తహసిల్దార్ లు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి నిర్మూలనకు కృషి

**వాంకిడి, మార్చి 24 (ప్రభాత సమాచారం)** క్షయ వ్యాధి నిర్మాణపు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ఆయే షా, డాక్టర్ రియాజ్ పేర్కొన్నా రు. మంగళవారం ప్రపంచ క్షయ నివారణ దినం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి మండల కేంద్రంలోని శివాజీ చౌక్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రెండు వారాల కంటే ఎక్కువ దగ్గు ఉండి, సాయంత్రం వేళ జ్వరం ఉంటే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిల్లో చికిత్స చేయించుకో వాలన్నా రు. వ్యాధి సోకిన వారికి మందులు అందిస్తారన్నారు. ఆరోగ్యశాఖ సూచనలు పాటి స్తూ క్షయ వ్యాధి నివారణకు కృషి చేయాలన్నారు. అలాగే టీబీ పాజిటివ్ ఉన్నవారికి పౌష్టికాహారం కోసం నిశ్చయ్ పోషణ యోజన క్రింద ప్రతినెల వారి అకౌంట్లో రూ.1000లు జమ చేయడం జరుగుతుం దన్నారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు, ఆసుపత్రి సిబ్బంది, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

